తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :231 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 04 బుధవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## భారత్,చైనాల మధ్య సంబంధాలు
# బలోపేతం

సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు

లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,డిసెంబర్3తెలుగు వెలుగు:**

గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని,

వివరాలు 2లో

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్3తెలుగు వెలుగు:**



వివరాలు 2లో

## బీఆర్ఎస్ పరాజయానికి
# కాంగ్రెస్ గెలుపు కు ఏడాది...!!



కర్ణుని చావుకి ఎన్ని కారణాలు టీఆర్ఎస్ పార్టీ పతనానికి అన్ని కారణాలు....

కాంగ్రెస్ విజయానికి ఊహించని మలుపులు...

తెలంగాణకి సరికొత్త లీడర్ గా అవతరించిన రేవంత్ రెడ్డి ...!

కాంగ్రెస్ పార్టీకి అనితర సాధ్యమైన విజయం...



గున్నాల అనిల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాజకీయాల్లో ఎవరూ ఊహించని వినూత్న రాజకీయ మార్పు జరిగి ఏడాది పూర్తి అవుతుంది. గత ఏడాది ఇదే రోజ్జున వచ్చిన ఎన్నికల ఫలితాల్లో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అనూహ్యమైనా విజయం సాధించిన సంగతి పాటకులకు విధితమే. ఉమ్మడి రాష్ట్రంలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అరవై సీట్లను గెల్చుకోలేదు. కాంగ్రెస్ పార్టీలో రారాజుగా చెప్పుకునే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనూ ఇన్ని సీట్లు రాలేదు. కానీ రేవంత్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనితర సాధ్యమైన విజయాన్ని తెచ్చి పెట్టింది.ఎవరూ ఈ స్థాయి విజయం ఉంటుందని అంచనా వేయలేకపోయారు. సర్వేలు .. ఎగ్జిట్ పోల్స్ కూడా ధైర్యంగా చెప్పలేకపోయాయి. అయితే రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎవరూ ఊహించని అనూహ్య విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

వివరాలు 2లో

## నేర నియంత్రణ చట్టాలు
# బలమైన ముందడుగు

బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి

భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు

చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ

**చండీఘడ్,డిసెంబర్3తెలుగు వెలుగు:**




రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది.

వివరాలు 12లో

## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం

నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం

ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్3తెలుగు వెలుగు:**



వివరాలు 2లో



## సమావేశాల తీరుపై
# హెచ్చరించిన స్పీకర్

**హైదరాబాద్, నవంబర్ 3తెలుగు వెలుగు:**

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఆరు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకుండానే ఉభయ సభలు వాయిదాలు పడుతూ వస్తున్నాయి. అయితే, మంగళవారం మాత్రం సభా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నప్పటికీ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక హెచ్చరికలు చేశారు. వాయిదాల కారణంగా సభా కార్యకలాపాలకు మరింత అంతరాయం కలిగితే..

వివరాలు 2లో

# లక్ష కేసులు పెట్టినా సరే

ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 3తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు



వివరాలు 2లో

## ఏక్‌నాథ్ సిండేకు
# డిప్యూటీ సీఎం పదవి

5న ప్రమాణస్వీకారం

**ముంబై, నవంబర్ 3తెలుగు వెలుగు:**

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే .. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి.

వివరాలు 12లో



## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను
# రాయితీ లేదు

లోక్‌సభలో మంత్రి పంకజ్ చౌదరి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్3తెలుగు వెలుగు:**

సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు కోరుతూ అనేక ప్రతిపాదనలు, బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రతి సంవత్సరం స్వీకరిస్తారు. అయితే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో సీనియర్ సిటిజన్లకు సంబంధించిన



వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## ఇతిహాసపు చీకటి కోణాన్ని
# చెరి పేద్దాం

బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరా లు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. ఔల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది.

మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

## బీఆర్ఎస్ పరాజయానికి
# కాంగ్రెస్ గెలుపు కు ఏడాది...!!

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో కేసీఆర్ ఉన్నంత కాలం మరో పార్టీకి చోటు లేదని ఆయనను దాటే లీడర్ లేరని అనుకున్న వారి అంచనాలు తలకిందులయ్యాయి. కెసిఆర్ నేను చెప్పిందే వేదం నేను గీసిందే శాసనం అన్న రీతిలో పాలన కొనసాగించారు. తెలంగాణ ప్రజల చేత పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులు ఇస్తాను సారంగా అడ్డగోలుగా ఖర్చు చేశారు తెలంగాణ రైతుల బాధలను పట్టించుకోకుండా ఎక్కడో బీహార్ రాష్ట్రంలో నీ రైతులకు సహాయం చేశారు అది గమనించిన తెలంగాణ రైతులు ఎట్టి పరిస్థితుల్లో టిఆర్ఎస్ ని అధికారంలోకి రానివ్వకూడదని కంకణం పట్టుకున్నారు అది కేసీఆర్ గమనించలేదు అది పెద్ద పొరపాటు చేశారు. ఒకటి కాదు రెండు కాదు కర్ణుని చావుకి సవాలక్ష కారణాలు టిఆర్ఎస్ పతనానికి చాలా కారణాలే ఉన్నాయి.తెలంగాణ లో సరికొత్త లీడర్ గా అవతరించిన రేవంత్ రెడ్డి ఆవిష్కృతమయ్యారు. ఎన్నికలకు జరగడానికి ఆరు నెలల ముందుగా పరిస్థితి చూస్తే కాంగ్రెస్ పార్టీ విజయంపై నమ్మకం అంతంత మాత్రం ఉండేది , చాలా మంది బీజేపీకి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ ను ఓడించేది బీజేపీనే అని ఓపెన్ ప్రకటన లు ఇచ్చి వెళ్లిపోయిన రాజగోపాల్ రెడ్డి వంటి వాళ్లు.. బీజేపీ కాదు.. కాంగ్రెస్సే బీఆర్ఎస్ ను ఓడిస్తుందని చెప్పి తిరిగి వచ్చేశారు.స్వార్థానికి పోకుండా పార్టీలో అందర్నీ కలుపుకుని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని గెలుపు తీరాలకు చేర్చారు. ఇది రేవంత్ .. కాంగ్రెస్ గెలుపు మాత్రమే కాదు.. బీఆర్ఎస్ ఓటమి కూడా. తెలంగాణ వాదాన్ని వదిలేసి.. భారత రాష్ట్ర సమితిగా మార్పు చేసి.. దేశ రాజకీయాలను మలుపు తిప్పాలనుకున్న కేసీఆర్ కు ఎదురైన పరాభవం ఆ ఓటమి. ఓ చిన్న తప్పు చేసి పూర్తిగా అధికారాన్నికోల్పోయారు గ్రేటర్ పరిధిలో తప్ప.. తెలంగాణ వాదానికి ఆయువుపట్టు లాంటి ఉత్తర తెలంగాణలో ఆయన పట్టు కోల్పోయారు. ఫలితంగా పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఉనికి పూర్తిగా ప్రశ్నార్థకమయ్యే ఫలితం వెలువడ్డాయి.ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా.. బీఆర్ఎస్ అయినా ఏడాది కిందటి వచ్చిన ఫలితాల్ని.. అంతకు ముందు పరిస్థితుల్ని బేరీజు వేసుకుని రాజకీయం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. ఎందుకంటే ఒక్క ఏడాదిలో వారికి ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సిన పరిస్థితులు కాలం తెచ్చి పెట్టింది. అదే స్థాయిలో కూడా సంవత్సరంలోనే రేవంత్ రెడ్డి పై వ్యతిరేకత కూడా మొదలయ్యింది. ప్రధానంగా హైడ్రా ఏర్పాటు చేయడంతో ముందుగా ఎంతో పేరుతెచ్చిన హైడ్రా రాను రాను రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి పలక కింది భలేముగా తయారైంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా నెరవేరకపోవడం రైతు రుణమాఫీలు పూర్తిస్థాయిలో చేయకపోవడం రైతుబంధు వంటి పథకాలలో పూర్తిగా విఫలమయ్యారని ప్రజలలో వ్యతిరేకతను మూటగట్టుకున్నారు మహిళలకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు సైతం ఇవ్వకపోవడం రేషన్ కార్డులు కొత్తవి జారీ చేయకపోవడం వంటి రేవంత్ రెడ్డి పై ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా తప్పుగా అడుగులు వేయకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకొని అన్ని పథకాలను అమలుపరిస్తే ప్రజల నుంచి కొంతమేరైనా వ్యతిరేకతను తగ్గించుకున్నవచ్చు ఆ దిశగా ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి ఎలాంటిదోక ఉండాలని భావన

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

మొదటి పేజీ తరువాయి

భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ధించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటినీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఒఎ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పనిచేస్తున్నారన్నారు.అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వైర్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

## సమావేశాల తీరుపై
# హెచ్చరించిన స్పీకర్

మొదటి పేజీ తరువాయి

వారాంతాల్లోనూ సభను సమావేశపర్చాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లోనూ ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనకు తెరపడింది. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న తరుణంలో లోక్‌సభలో, రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిపేందుకు ప్రభుత్వం, ప్రతిపక్షాలు సోమవారం ఓ అంగీకారానికి వచ్చాయి. డిసెంబర్ 13, 14 తేదీల్లో దిగువ సభలో, డిసెంబర్ 16, 17 తేదీల్లో ఎగువ సభలో రాజ్యాంగంపై చర్చ ఉంటుంది.

## భారత్,చైనాల మధ్య సంబంధాలు
# బలోపేతం

మొదటి పేజీ తరువాయి

అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. 'ఏప్రిల్-మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## ఢిల్లీకి రావాలంటేనే
# విసుగు కలుగుతోంది!

మొదటి పేజీ తరువాయి

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

## సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను
# రాయితీ లేదు

మినాహాయింపుల వంటి ప్రతిపాదనలేవి పరిశీలనలో లేవని ఇటీవల పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధుల సంక్షేమ సంఘాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి సీనియర్ సిటిజన్ల కోసం ఆదాయపు పన్ను సవరణను కోరుతున్నాయా?, అలాగే సీనియర్ సిటిజన్లకు వార్షిక ఆదాయం రూ.7.5 లక్షల వరకు పన్ను రాయితీ కల్పించాలని, రూ.10 లక్షల వార్షిక ఆదాయం వరకు 5 శాతం ఆదాయపు పన్ను విధించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా?, సీనియర్ సిటిజన్ల జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఈ ఆర్థిక సంవత్సరం నుండి రూ. 1.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు సవరించబడుతుందా? అని సభ్యులు అడిగిని ప్రశ్నలేవి ప్రతిపాదనల్లో లేవని స్పష్టం చేశారు. రేంద్ర మోడీ 3.0 ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ కోసం దేశం ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు విషయంలో స్పష్టత వచ్చిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. సాధారణంగా ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. జూలైలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం జూలైలో ఆవిష్కరించిన కేంద్ర బడ్జెట్‌లో అనేక పన్ను మార్పులను ప్రకటించింది. కొత్త పన్ను విధానంలో జీతం పొందే ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరంలో రూ. 17,500 వరకు పొదుపు ఉండేలా బడ్జెట్‌లో పన్ను రేటు నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు. ఉద్యోగులకు లభించే స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 శాతం పెంచి రూ. 75,000కి పెంచారు. పెన్షనర్లకు కుటుంబ పెన్షన్‌పై తగ్గింపును రూ. 15,000 నుండి రూ. 25,000కి పెంచారు. సుమారు నాలుగు కోట్ల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు గత బడ్జెట్ చర్యలు తీసుకున్నారు. అలాంటి చర్యలేవి ఈ బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# లక్ష కేసులు పెట్టినా సరే

మొదటి పేజీ తరువాయి

అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు.నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి

-10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం..?

-రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి...

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్....

తెలుగు వెలుగు ప్రతినిధి
కరీంనగర్ డిసెంబర్ 03

కొత్తపల్లి హవేలీ నుండి వయ షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలం లోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని ఆర్ అండ్ బి ఎస్ . ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్.ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ..షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయిన ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. , ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి, కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడంతో వాహనదారులు,ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత



ఎవరిదన్నారు...?ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్ , ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్,కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన.

కొడిమ్యాల:డిసెంబర్ 3(తెలుగు వెలుగు)

పూడూరు రైతు వేదిక లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది.యాసంగి వరి లో నారుమడి యాజమాన్యం గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. యాసంగి వరిలో నారుమడికి సంబందించి సందేహాలను శాస్త్రవేత్తలతో వెల్మల రామిరెడ్డి అను రైతు అడిగి తెలుసుకొని వారి అనుభవాలను పంచుకున్నారు.పూడూరు ప్యాక్స్ ఛైర్మెన్ బండ రవీందర్ రెడ్డి యాసంగి సన్న వడ్ల బోనస్ గురించి అడిగి తెలుసుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ పాల్గొని,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఋణ మాఫీ గురించి రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి పి జ్యోతి మాట్లాడుతూ ఋణ మాఫీ వివరాలను తెలియజేశారు.తర్వాత హార్టికల్చర్ అధికారులు ఆయిల్ పామ్ సాగు గురించి రైతులకి వివరించారు.ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం కలదు.దీనిలో హార్టికల్చర్ అధికారి శ్యామ్ ప్రసాద్,ఏఈఓలు గ్రీష్మ ,రాజేష్ ,శ్రీలత,ప్రశాంత్,లోహియా ఎడిబుల్ ఆయిల్ మేనేజర్ భారత్ , ఆయిల్ పామ్ ఇన్చార్జి ఆఫీసర్ అనిల్ మరియు రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సంజీవరెడ్డి పదవికాలం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన మాద్వార్ యువనాయకులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి
నారాయణఖేడ్ డిసెంబర్ 03

ఈరోజుతో గౌరవనీయులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు తన ఎమ్మెల్యే పదవిని నేటితో మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంటు నందుకు వారికి మాధ్వార్ తాండ గ్రామపంచాయతీ తరఫున హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ గత పది ఏళ్ల సంవత్సరకాలంలో, నారాయణఖేడ్ ప్రజలకు బిఆర్ఎస్ చేసినటువంటి వైఫల్యాలను ఎప్పటికప్పుడు,ఎండగడుతూ ,కాంగ్రెస్ కార్యకర్తల వెంట ఉంటూ, అన్యాయం జరిగిన చోట అండగా నేనున్నా అంటూ, నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తకు నష్టం జరిగిన చోట ఎదురు కొట్లాడుతూ , బిఆర్ఎస్ పెట్టిన ఎన్నో అక్రమ కేసులను తనపైన వేసుకుని, గత 2016 బై ఎలక్షన్ లో మరియు 2018 సాధారణ ఎలక్షన్ లో తనంటే ఏంటో నిరూపించుకొని, ఎన్నో నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ పెద్దలు టికెట్ కేటాయించి నప్పుడు ప్రచారం చేసుకోవడానికి కనీసం 10 రోజుల వ్యవధి లేకున్నా బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బందికి గురైనప్పుడు ఆదుకున్నందుకు, ఆయన వెంట పది సంవత్సరాలు కష్టనష్టాల్లో నడిచినటువంటి కార్యకర్తలతో, పెద్దలను కలపుకొని , తండ్రి కలను సాకారం చేసుకున్నటువంటి రోజ ఈ రోజుగా(03/12/23) చెప్పుకోవాలి.



ఈరోజును కార్యకర్తలు ఎప్పుడు మర్చిపోరు మాములుగా సంజీవరెడ్డి గారి నుండి గౌరవనీయులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే గారు మార్పు చెందిన రోజు,మనం సంతోషపడిన రోజు ఈ రోజు ఈ సంవత్సర కాలంలో మన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ తీసుకురావడం, ఆర్టీవో ఆఫీస్ ను తీసుకురావడం, నారాయణఖేడ్లోని లైబ్రరీని పునరుద్ధరింప చేసి ఎంతోమంది యువకులను పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా తయారు చేయటం, అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, స్టడీ సర్కిల్ మరియు ఐటీఐ కాలేజీ మరియు ఇండోర్ అవుట్డోర్ స్టేడియాల గురించి ప్రపోజల్ పెట్టడం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాలకు ఐదు నుండి 10 లక్షల సిసి రోడ్లు మంజూరు చేయడం, తాండలలో మారుమూల గ్రామాల్లో ఉన్నటువంటి



పాఠశాలలోని మరుగుదొడ్లు, శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలలను భవనాలను మరమ్మత్తు చేయడం పాఠశాలలో స్కావెంజర్లను ఏర్పాటు చేయడం మరియు పలు గ్రామాలలో బీటీ రోడ్లు శంకుస్థాపన చేయడం, ఆరేడు కిలోమీటర్లు నడిచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు గత 30 సంవత్సరాల నుండి కష్టపడుతున్న గ్రామాలలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం ఇలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ తన నాన్నగారు మాజీ ఎమ్మెల్యే కీర్తి శేష్యులు పట్లోళ్ల కిష్టారెడ్డిని గుర్తు చేసుకుంటున్నారు ప్రజలు.నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రెండు లక్షల మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేటట్టు స్థానం సంపాదించు కున్నారని మునుముందు మరెన్నో అభివృద్ధి పనులను నారాయణఖేడ్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టగలరని కోరుకుంటున్నాము అని వడిత్య సర్దార్ నాయక్ కాంగ్రెస్ నాయకులు మరియు పిట్ల శివరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

-కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

-తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. వసుంధర యాదవ్...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3 )

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు.వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు.పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్సై ఆరోగ్యం ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా పెద్దపల్లిలో టీటీడీ భవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

(తెలుగు వెలుగు ప్రతినిధి
కరీంనగర్ డిసెంబర్ 3)

తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 11న గీతా జయంతిని పురస్కరించుకొని పలు జిల్లాల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలను నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగానే మంగళవారం పెద్దపల్లి అరబిందో హైస్కూల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగిందని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మెంగనీ చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నతనం నుండి భక్తి భావం పెంపొందించాలని ఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగం 6.7 శ్లోకాలను ఈ సంవత్సరం ఆరు ఏడు తరగతులు ఒక విభాగం 8.9 తరగతులు రెండవ విభాగంగా భవద్గీతలోనే 700 శ్లోకాలకు 18 సంవత్సరాలు లోపు వయసు వారికి ఒక విభాగం 18 సంవత్సరాలు పైబడిన వారికి రెండవ విభాగం ఏర్పాటు చేసి ప్రథమ బహుమతి వెయ్యి రూపాయలు ద్వితీయ బహుమతి 750 రూపాయలు తృతీయ బహుమతి 500 రూపాయలు అందిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అందివ్వడం జరిగిందని చంద్రశేఖర్ తెలిపినారు సీనియర్స్ విభాగంలో ఇండియన్ మిషన్ సెకండరీ స్కూల్ బి సహస్ర 9వ తరగతి విద్యార్థిని ఫస్ట్ ప్రైజ్ ఆల్ ఫోర్ స్కూల్ విద్యార్థిని జే హర్షవర్ధని 8వ తరగతి విద్యార్థిని సెకండ్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ జి శివమయి థర్డ్ ప్రైస్ జూనియర్స్ విభాగం ఆల్ ఫోర్స్ విద్యార్థిని చెవుల రిశ్విత సెవెంత్ క్లాస్ ఫస్ట్ ప్రైస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ శ్రీ నిత్య సెకండ్ ప్రైజ్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ సిక్స్త్ క్లాస్ ఎం వర్షిని థర్డ్ ప్రైస్ అలాగే కన్సోలేషన్ బహుమతులు అరబిందో స్కూల్ సంజు శ్రీ ఆల్ ఫోర్స్ స్కూల్ మన్విత వాణి స్కూల్ వి సహస్ర సిక్స్త్ క్లాస్ చల్ల లక్ష్మి నారాయణ విజ్ఞాన్ స్కూల్ నలుగురికి కన్సోలేషన్ బహుమతులు మిగతా వారందరికీ గెలుపొందిన ప్రతి ఒక్కరికి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాకు అందించడమే కాక అన్నింటికి ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషించడం జరిగింది గెలుపొందిన వారందరికీ ప్రైజ్ మనీ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందించడం జరిగిందని చంద్రశేఖర్ తెలియజేశారు




ఇట్టి కార్యక్రమంలో ధర్మాచార్యులు కేశెట్టి వీరన్న మానకొండూరు మండల్ నేరెళ్ల సదయ్య కాల్వ శ్రీరాంపూర్ మండల్ రామ్మోహన్ రావు బసంత్ నగర్ గొల్ల మానస కాలనీ పిట్టల స్వరూప ధర్మారం మండల్ బి అంజలి గోదావరిఖని ధర్మాచార్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహణలో తమ వంతు నిర్వహించడం జరిగింది అలాగే న్యాయ నిర్ణయితలుగా ఎలాంకి వైకుంఠం రాచర్ల వసంతం రామ్మోహన్రావు బి అంజలి రాచర్ల ఉదయలక్ష్మి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు., అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీ అరబిందో కాకతీయ సెకండరీ స్కూల్ పెద్దపల్లి వారు,రేగులపాటి వెంకటరమణ రావు మనీ దంపతులు వారి యొక్క స్కూలును కార్యక్రమ నిర్వహనకు అందించి షామియానా టెంటు స్కూల్ తరఫున, అన్ని విధాల సౌకర్యాలు కల్పించి వారి స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ స్కూలు బృందంచే అన్ని విధాల సహకారాలు అందించినందుకు వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రసాదించాలని అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శ్రీనివాసుని కృపాకటాక్షాలు ఉండాలని నిర్వాహకులు మెంగని చంద్రశేఖర్ తెలియజేశారు.

# నిరసన ర్యాలీని ముందుండి నడిపిన

జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు

సంగారెడ్డి జిల్లాతెలుగు వెలుగు ప్రతినిధి

,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి రాజేశ్వర్రావు దేశ్పాండే గారు,నిరసన ర్యాలీని ముందుండి నడిపిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు గారు,అసెంబ్లీ కో కన్వీనర్ మల్లేశం,సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ కసిని వాసు,మందుల నాగరాజు, మండల పట్టణ అధ్యక్షులు కే.శ్రీనివాస్, డి.సుధాకర్,కే.పాపయ్య, ద్వారక రవి,జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబదాస్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి పూశన్నగారి శ్రీశైలం,భవాని ప్రసాద్, ధారా రాజేష్, నవీన్,సుభాష్,నాగరాజు, అశోక్,కుమార్,నర్సింలు, రాజు,అశోక్,శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి



# మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ అప్పల అశోక్ కు పరామర్శ

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3 )

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ ప్రతాపవాడలో ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ అప్పల అశోక్ తండ్రి అప్పల రాములు,రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు,అప్పల రాములు,మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ సందర్భంగా..రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..హుజురాబాద్ నాలుగో వార్డ్ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ అపరాజ ముత్యం రాజు,బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్,ఎమ్మెల్యే తో ఉన్నారు..




# మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించిన

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

తెలుగు వెలుగుప్రతినిధి పటాన్చెరు2024 డిసెంబర్ 03

మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతి పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో.. ఆనాటి సమైకాంధ్ర పాలకులు ఉద్యమకారులను తీవ్రంగా అణచివేస్తున్న సమయంలో.. తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. టిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి ఉద్యమకారుడు మంద భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, యాదవ్ చిరుమని శ్రీనివాస్, నల్తూరు యాదగిరి, పోచయ్య పాల్గొన్నారు.



# లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి.

## పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## %ూౌనజ% ముందు ధర్నా- వినతి పత్రం

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

ఆశా వర్కర్స్ సమస్యలను తక్షణ పరిష్కరించాలని లెప్రసీ పల్స్ పోలియో సర్వే చేసిన పెండింగ్ డబ్బులను తక్షణమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన కనీస వేతనం 18 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఆశా వర్కర్ సమస్యలు పరిష్కరించాలని స్థానిక %జూష్త్రఙ% ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఆశా వర్కర్స్ పనిచేస్తున్న వారికి ఫిక్స్ వేతనం అమలు కావడం లేదు అన్నారు విపరీతంగా పనిభారం పెరుగుతుంది గతంలో లెప్రసీ సర్వే పల్స్ పోలియో ఇతర అనేక రకాల సర్వేలు చేస్తున్న వాటికి డబ్బులు చెల్లించడం లేదు అన్నారు . అది చేసిన వాటికి డబ్బులు ఇవ్వకుండా మళ్ళీ సర్వేలు చేయాలని ఒత్తిడి చేయడం దుర్మార్గమన్నారు. గతంలో సర్వే చేసిన వాటికి డబ్బులు తక్షణ ఇవ్వాలని ఆ తర్వాతనే మిగతా సర్వేలు చేస్తామని ఆయన హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18000 ఇస్తానని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు జరపడం లేదు ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు పోవడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారు ప్రతి గ్రామంలో బస్తీల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు నిత్యం సేవ ఆశా వర్కర్లు అన్నారు . ఆశా వర్కర్లకు ఈఎస్ఐపిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ నాయకులు లావణ్య .స్వప్న, పి లక్ష్మి సాయి శిరీష సరిత అనిత పుష్పలత కృష్ణవేణి హేమలత స్రవంతి తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి.

## -పెద్దపల్లికి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలి..

## -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 03)

ఈనెల నాలుగో తేదీన పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న యువ వికాసం సభను ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు కోరారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు..మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ సభలు జరుగుతున్నాయని తెలిపారు.ఇందులో భాగంగానే ఈనెల 20వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనకు విచ్చేసారని చెప్పారు. ఈనెల నాలుగో తేదీన పెద్దపల్లిలో నిర్వహించే యువ వికాసం విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ నిరుద్యోగ విజయోత్సవ సభలో గ్రూప్-4 తోపాటు సింగరేణిలో ఉద్యోగాలు పొందిన 9000 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యే ఏడు ఏజెన్సీ లతో ఒప్పంద పత్రాలపై సంతకం, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవంతో పాటు పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో ముఖ్యమంత్రి సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని రాజేందర్ రావు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రికార్డు సృష్టించిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఒక ఏడాదిలోనే 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏడాది కాలంలో 54 వేల ఉద్యోగాలు ఏ రాష్ట్రంలోనూ ఇవ్వలేదని, తెలంగాణలో



కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందని తెలిపారు. అదేవిధంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని, ఇప్పటివరకు అన్నదాతల సంక్షేమానికి 57 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రెండు లక్షల వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో ఏడాదిలోనే మాఫీ చేయడం దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. 25 లక్షల మంది రైతులకు సంబంధించి 21 వేల కోట్లను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. ఇచ్చిన మాట మీద నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇందుకు ఏడాది కాలంలో నిరాటంకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనమని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి..

## ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం..

## నీలం మధు ముదిరాజ్..

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ) పటాన్చెరు :-

మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.




# ఇన్దుర్తి పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపిక

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 03

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తి లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్ష మహేవిష్ జిల్లా స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో తాను "వనరుల సద్వినియోగం " అనే 78 ప్రదర్శనలో తాను "ఆవు పేడ మన నిత్య జీవిత అవసరాలను ఎలా తీరుస్తుందో" అనే ప్రదర్శనకు రాష్ట్రస్థాయికి వెళ్లడం జరిగినది.ఈ ప్రదర్శనపాఠశాలలో పనిచేస్తున్నసైన్సు ఉపాధ్యాయులు, ఓదెలుకుమార్,మాధవి ప్రోత్సాహంతో ప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యా యుల ,సహకారంతో ప్రదర్శన రాష్ట్ర సాయికి వెళ్లడం జరిగినది.ఈ సందర్భంగా మంగళవారం రోజు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీమతి జయప్రద, మంజుల, ప్రతాప్ రెడ్డి, వేణు, ఎస్ వివర్ చారి, ఓదెలు కుమార్ ,మాధవి, రఘుపతి రెడ్డి పవన్ కుమార్ , సవిత నిహారిక,మునిందర్,గ్రామ ప్రముఖులు అభినందించారు.




# విష జ్వరాల భారీ నుండి కాపాడండి డ్రైనేజీ లైన్ మంజూరు చేయండి..

## సీనియర్ జర్నలిస్ట్ ఏ విజయేందర్ రెడ్డి

(హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)



రామంతాపూర్ బాగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి తీవ్రత అవ్వడంతో కాలనీవాసులు విష జ్వరాలు బారిన పడుతున్నారని డ్రైనేజీ లైను లేక సెప్టిక్ ట్యాంక్ నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతున్నాయని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించారు వెంటనే జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి తక్షణమే బాలకృష్ణ నగర్ కాలనీకు డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,నాగేష్, రఫీక్, క్రిష్ణ ,సీనియర్ జర్నలిస్ట్ ఏ.విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు



# సంగారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు

(సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 03 తెలంగాణతెలుగు వెలుగు ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తయారీ విచ్చల విడిగా సాగుతోంది. కల్తీ కల్లు తాగిన వారు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటూ ఉండ గా.. కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తు తున్నారు.డైజీ ఫామ్, ఆల్ఫోజోలాం వంటి మత్తు పదార్థాలు కలిపి కల్తీ కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ కల్లుపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడుతు న్నారు. దీంతో కల్లు తయా రీదారులు రెచ్చిపోయి మరీ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు యధేచ్ఛగా తయారవు తోంది. రోజూ కొన్ని వేల లీటర్ల కల్తీ కల్లు తయారై జనం మధ్యకు వెళ్తోంది. మత్తు పదార్థాలను కలిపి కల్లు తయారు చేస్తున్నారు. జిల్లాలో 40 వరకు కల్లు డిపోలు ఉన్నాయి. ఈ 40 డిపోల నుంచి నిత్యం వేలాది సీసాల కల్తీ కల్లు జనం మధ్యకు వెళ్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిగతా టైమ్ లో అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.సంగారెడ్డి జిల్లాలో పెద్దగా తాటి, ఈత చెట్లు లేవు. కానీ, ఇంత కల్లు ఎక్కడి నుంచి వస్తోంది అన్నది మాత్రం కొంచెం సందేహించాల్సిందే. పెద్ద పెద్ద డబ్బాల్లో కల్తీ కల్లును తయారు చేసి జనంలోకి వదులుతున్నారు. ఈ కల్తీ కల్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.కొన్ని సందర్భాల్లో ప్రాణాలే పోతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించాలి. అసలు ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి, ఎన్ని తాటి చెట్లు ఉన్నాయి.. ఎంత దిగుబడి వస్తుంది? ఈ కల్లు అంతా ఎక్కడ తయారవుతుంది?అనే కోణంలో విచారించాలని స్థానికులు కోరుతున్నారు.40 డిపోలలో కల్తీ కల్లు తయారు చేస్తున్నా ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని జనాలు ప్రశ్నిస్తున్నారు. ఈ కల్తీ కల్లు తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు. మతిస్థిమితం లేక ఆసుప త్రుల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి,ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు రంగంలోకి దిగి కల్తీ కల్లు తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..



# చిన్న పిల్లలతో డ్యాన్స్ లు,స్టెప్పులు వేయించిన అల్ఫోర్స్ విద్య సంస్థలపైన చర్యలు తీసుకోవాలి....

**వారి రాజకీయ రంగ ప్రవేశంలో మొదటి అడుగే తప్పటడుగు పడింది.**

**చిన్న పిల్లలను డ్యాన్స్ పేరు మీద మానసికంగా,శారీరకంగా హింసిస్తున్న అల్ఫోర్స్ విద్య సంస్థల యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు పెట్టాలి..**

**-బిసి కుల సంఘాల ఐక్యవేదిక**

తెలుగు వెలుగు ప్రతినిధి

కరీంనగర్ డిసెంబర్ 3

ఒక ప్రైవేట్ కార్యక్రమంలో స్కూల్, కాలేజి పిల్లలతో డాన్స్ లు స్టెప్పులు చేయించి వ్యక్తిగత ప్రచారం చేయించిన "అల్ఫోర్స్ విద్యా సంస్థలు" యాజమాన్యం పైన చర్యలు తీసుకోవలని జిల్లా విద్యా అధికారికి బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షతలో వినతిపత్రం అందించారు...ఈనెల ఒకటవ తారీకు ఆదివారం రోజున అల్వార్స్ విద్యాసంస్థల చైర్మన్ తన రాజకీయ రంగప్రవేశం సందర్భంగా స్థానిక ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మెళనంలో ఆల్వార్స్ స్కూల్, కాలేజ్ హస్టల్ పిల్లలతో వారి తల్లిదండ్రుల అనుమతి లేకుండా, రాజకీయ వేదిక పైన డ్యాన్స్ లు స్టెప్స్ చేయిచండం పూర్తిగా "బలాల హక్కులను" కాల రాయడమే అవుతుందని బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు....తన విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులతో తన వ్యక్తిగతమైన ప్రచారం చేయించుకోవడం అంతేకాక చైర్మెన్ పేరు మీద రూపొందించిన ఎన్నికల ప్రచారం కు సంబంధించిన పాటల మీద డ్యాన్స్ లు చేయించడం ఇది పూర్తిగా ""బాలల హక్కులను"హరించడమే... ముక్కు పచ్చులారని పిల్లలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చేయించాడం చదువుకునే విద్యార్థులకు టార్గెట్ పెట్టి మరి ఓటర్ నామోదు చెయ్యాలని షరతులు విధించాడం అంటే ఇది పూర్తిగా బాలల హక్కుల చట్టాన్ని ఉల్లంగించమే అవుతుంది. నూతనంగా రాజకీయలకు వచ్చే వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కాని ఇతని రాజకీయ రంగ ప్రవేశంలోనే బాలల హక్కులను హరించడంతో మొదలు అయింది.....కార్పోరేట్ విద్యాసంస్థ అని పేరు చెప్పుకొని అల్ఫోర్స్ యాజమన్యం ప్రైమరీ చదువుకునే పిల్లల దగ్గరనే లక్షల రూపాయలు ఫీజుల రూపంలో



డబ్బులు వసులు చేస్తు పిల్లలను ఇలా మానసికంగా,శారీరకంగా హింసించి రాజకీయమైన ప్రయోజనలు పొందుతున్న పిల్లల హక్కులకు విరుద్ధం... వారు రాజకీయాల్లోకి రావలనుకునే వారు ఆదివారం సెలవుదినం అయినప్పటికి ఇలా విద్యార్థులను రాజకీయ మైన కార్యక్రమంలో వేదిక మీద డాన్సులు చేయించి విద్యార్థుల మానసిక స్థితిలో ఆతులు అడుకోని పైశాచిక ఆనందం పొందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం,పైన సమగ్రమైన విచారన జరిపి దీనికి బాధ్యులైన వారందరి పైన చట్టు వరమైన చర్యలు తీసుకోవలని కరీంనగర్ జిల్లా బిసి కుల సంఘాల ఐక్యవేదిక పక్షవ డిమాండ్ చేస్తున్నాం, వారు చర్యలు తీసుకోకపోతే ఈ విషయాన్ని చిల్డ్రన్స్ వెల్ఫేర్ కమీషన్ దృష్టికి తీసుకుపోతం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు... ఈ కార్యక్రమంలో మేకల చంద్రశేఖర్ యావవ్, గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్,తూల బస్కర్ రావు, గడ్డం అంజన్న, పూదరి రాజేశ్వరి గౌడ్, గర్శకుర్తి విధ్యనగర్, పోలవేణి సంపత్ యాదవ్ కొత్వల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3 )

చొప్పదండి పట్టణం సహా నియోజకవర్గంలోని వివిధ రకాల అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులను ఆదేశించారు..కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమృత్ పథకం ద్వారా చొప్పదండి నియోజకవర్గంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల కోసం స్థలం చూపాలని కోరారు.డి.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయించాలని,చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని, కొత్తగా మంజూరైన పనులను ప్రారంభించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అభివృద్ధి పనులను పరిశీలించి పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారులు అందరూ సమన్వయం తో పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు..కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే

( తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 3 )

ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కరీంనగర్ నగరపాలిక ఆధ్వర్యంలో మంగళవారం అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు సాగిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి నగరపాలిక కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే నిర్వహించామన్నారు.పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు.నగరపాలిక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు కళాజాత నిర్వహించారు.మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.




# స్నేహితుని జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం.

తెలుగు వెలుగు ప్రతినిధి

సతీష్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సతీష్ జ్ఞాపకార్థంగా సదాశివపేట పట్టణం లో బస్ స్టాండ్ వద్ద అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. వారి స్నేహ బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజగం సాగర్ పాల్గొన్నారు.



# అన్నపురెడ్డిపల్లి శివాలయం హుండీ లెక్కింపు...

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 3 (తెలుగు వెలుగు ప్రతినిధి)



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హుండీ ఓపెనింగ్ చేయడం జరిగింది. ఇట్టి హుండీ ఆదాయం 3,15,373 రూపాయలు ఆదాయం వచ్చినది. ఇట్టి హుండీ ఏప్రిల్ నెల నుండి డిసెంబర్ 3 తారీకు వరకు వచ్చిన హుండీ ఆదాయం ఇట్టి ఉండి కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం వారు ఆలయ మేనేజర్ పివి రమణ, వనమాగాంధీ, దోసపాటి రాంబాబు, గురుస్వామి బత్తుల వెంకట్రావు స్వామి, భక్తులు గ్రామస్తులు, దేవాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమంలో స్వామివారి కృపకు పాత్రులై ఉన్నారు. స్వామివారి సేవలో మేనేజర్ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అన్నపురెడ్డిపల్లి.



# తెలంగాణ అమరవీరునికి ఘనంగా నివాళులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి షాద్ నగర్ : డిసెంబర్ 3

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలు అర్పించిన అమరవీరుడు శ్రీకాంతాచారి కి టిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నట్రాజన్ ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, గుండు ఆశోక్, శరత్ కృష్ణ, సందీప్ సింగ్ బీఆర్ఎస్వి నాయకులు శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, హనుమంతు, నార్ల శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, శేఖర్, సంజు నాయక్, ప్రవీణ్, శివ, నవీన్, తేజ యాదవ్, సాయి తేజ, శివ నాయక్, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు...

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 3 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగులు దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఐ ఈ ఆర్ పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖనం, పరుగు పందెం మొదలగు పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక పథకాలను ఏర్పాటు చేస్తుందని, వాటిని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రజలు కూడా వారిపైన జాలి చూపకుండా తగిన చేయూతను ఇవ్వాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా. ప్రియాంక, ఎర్రగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వాసవి మా ఇల్లు సేవలు అభినందనీయం

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

పేద ప్రజల కోసం వాసవి మా ఇల్లు చేస్తున్న సేవలు అభినందనీయమని %u+××జ% చైర్మన్ నిర్మల రెడ్డి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో 1100 మంది వసతి గృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని చెప్పారు. వాసవి మా ఇల్లు వ్యవస్థాపకులు తోపాది అనంత కిషన్ తృప్తిగా సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ వసతి విద్యార్థుల కోసం వాసవి మా ఇల్లు సంస్థ ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. ఇదేస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి మా ఇల్లు చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం తనకు ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామని పేర్కొన్నారు. సంస్థకు వచ్చిన జాతీయ గుర్తింపు పత్రాన్ని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా తోపాజి అనంత కిషన్ కు అందజేశారు చైర్ పర్సన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్తక సంగం పట్టణ అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి మదన్మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన, సంతోష్ కుమార్, కౌన్సిలర్ నాగరాజు, టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జిరాక్స్ -స్టేషనరీ ప్రారంభించిన

తెలుగు వెలుగు ప్రతినిధి

సదాశివపేట పట్టణంలో గల 4 వార్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైస్కూల్ ఎదురుగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జిరాక్స్ -స్టేషనరీ లో 0% ప్లాస్టిక్ ఏక్లోస్టిక్ ప్రొడక్ట్స్ స్టోర్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ పురపాలక సంఘ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ గారు మరియు వైస్ చైర్మన్ చింతా గోపాల్ గారు పురపాలక సంఘ కమిషనర్ జై ఉమా గారు, సంగారెడ్డి జిల్లా %ణవీజ% మల్లీశ్వరి మెప్మా, అధికారులు,సదాశివపేట పురపాలక సంఘ మెప్మా విభాగం,ఆర్పీలు సమాఖ్య సభ్యులు,పురపాలక సంఘం సభ్యులు పాల్గొన్నారు



## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్:డిసెంబర్ 03 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు రిటైర్డ్ అయిన సిబ్బంది,ఇకపై ఉచిత చికిత్సల కోసం తార్నాక లోని ఆర్టీసీ పెద్ద ఆసుపత్రికి రావలసిన బాధ తప్పనుంది.. ఆర్టీసీ పెద్ద ఆసుపత్రికి అనుబంధంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో 14 ఆర్టీసీ డిస్పెన్సరీలను ఆస్పత్రులు గా మార్చనుంది, ఆర్టీసీ యాజమాన్యం..అయితే ఎమర్జెన్సీ కేసులు మాత్రం డిస్పెన్సరీ లో ఉండవు అత్యవసర సేవలు తప్ప మిగతా వైద్యం వీటిల్లోనే అందిం చేలా ఏర్పాట్లు చేస్తోంది. కొత్తగా వైద్యుల నియామ కం జరగడంతో పాటు.. ఆర్టీసీ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వారు మందుల కోసం ప్రతిసారి హైదరాబాదుకు రావలసిన అవసరం ఇకపై ఉండదుఇకపై డిస్పెన్సరీ ఆసుపత్రిలో ఉచితంగా మందులు అందిస్తారు. మరోవైపు కొత్తగా ఏర్పడ్డ పెద్ద జిల్లా కేంద్రాల్లో కూడా డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయంలో భాగంగా నాగర్ కర్నూల్ లో డిస్పెన్సరీ ఆసుపత్రి ఏర్పాటయింది, మిగతా వాటిల్లో కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు...



## రెండు లక్షల రుణమాఫీకి ఎగనామం... వడ్లకు బోనస్ బోగస్...

### సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు... గడిచిన యాడాది పాలనలో రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఒరగబెట్టింది ఏమీ లేదు... ఏడాది కాలంలోనే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచింది... రెండు లక్షల రుణమాఫీకి ఎగనామం... వడ్లకు బోనస్ బోగస్... ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు ... గ్యారంటీల అమలుపై తొలి సంతకం పెడతామని రాష్ట్ర కాంగ్రెస్ నేతల నుంచి జాతీయ కాంగ్రెస్ నేత వరకు వాగ్దానాలు చేశారు.... వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 350 రోజులు గడుస్తున్న హామీలను అమలు చేయడం లేదు...గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా కుట్రలు చేస్తుంది...



## ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలి...

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా మంగళవారం నిర్వహించిన %జ వీ జబజా - 2ఖ% రన్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2%ఖ% రన్ సంగారెడ్డి ఐబి నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉత్సాహపూర్వకంగా సాగింది. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, శారీరక , మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజలలో సామూహిక ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరం అని ఆయన తెలిపారు.యువతలో ఉత్తేజాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు., ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి ఆర్టీవో రవీందర్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసీం బేగ్, తహసీల్దార్ దేవదాస్, టి జి ఈ జె ఏ సి చైర్మన్ ఏం డి జావీద్ ఆలీ, ఇతర అధికారులు, వివిధ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.





# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి...

**-హుజురాబాద్ లో దివ్యాంగుల కొరకు కార్యాలయం కు కృషి చేస్తా**

**-ఇందిరమ్మ ఇళ్లల్లో అర్హులైన వారికి ప్రాధాన్యత**

**-మీకు ఏ అవసరం వచ్చిన మీకు అండగా ఉంటాను ఉద్యోగ అవకాశాలకు కృషి**

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్**

**తెలుగు తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 03**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విడుదల ప్రణవ్ అన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రణవ్ కు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ...దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది, దాంట్లో భాగంగానే దివ్యాంగుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందన్నారు. దివ్యాంగులకు రావలసిన హక్కులను పూర్తిస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాసు మాట్లాడుతూ.. పుట్టుకతో దివ్యాంగులే అయినా కానీ సకలాంగులకు ఏమాత్రం తీసుకొని విధంగా అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. సరికొత్త నైపుణ్యాలతో అనేక రంగాల్లో దివ్యాంగులు ప్రతిభ కనబరుస్తున్నారని ప్రభుత్వం గుర్తించి మరింత ప్రోత్సహించాలని కోరారు. వికలాంగులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించే విధంగా ప్రవర్తించకూడదని తోటి సోదరులుగా కుటుంబ సభ్యులుగా భావించాలన్నారు.వికలాంగులు కేవలం లోపాల కారణంగా తల్లిదండ్రులపై బంధువులపై ఇతరులపై ఆధారపడుతున్నారే తప్ప సకలాంగులతో అన్ని రంగాలలో దీటుగా నడుస్తున్నారని తెలిపారు. దివ్యాంగులలో కూడా సమాజాన్ని సరైన బాటలో నడిపించే గురువులు గాను తల్లిదండ్రులు గాను సైంటిస్టులుగాను మెకానికల్ గాను ఆర్టిస్టులు గాను మరెన్నో రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. వికలాంగుల పట్ల చిన్నచూపు చూడడం తగదని వీలైతే వారికి చేయూతనిచ్చి వారి ప్రతిభను



గుర్తించి వారి జీవనోపాధికి జీవనాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఎలాంటి పనులు చేసుకోలేక జీవనోపాధిని కల్పించుకోలేక కేవలం పించన్ మీదనే ఆధారపడి పింఛను వస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు.అలాంటి వారికి పింఛన్లు సరైన సమయాలలో రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉపకరణాలను అందించాలని, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని, దివ్యాంగులు అయినందువల్ల కిందిస్థాయిలో గల ఇండ్లను కేటాయించి వారిని ఆదుకోవాలని వేడుకున్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు చదువు లేని వారికి పెన్షన్లు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఆరోగ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లుగా దివ్యాంగులకు కూడా బస్సు పాసులు పంపిణీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా 6000 రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగ సమాచారం వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాస్, హైదరాబాద్ మండల దివ్యాంగుల కమిటీ అధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు వలబోజు పర బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు స్వప్న, రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి కట్కూరి రవీందర్,కోశాధికారి మొగిలి, సహాయ కార్యదర్శి రుద్రాల క్రాంతి,కుమార్, గోరేమియా రాజిరెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్,భాస్కర్ లింగారెడ్డి, సంపత్, అమరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

### సనాతన ధర్మాన్ని బోధించిన తొగుట పీఠాదిపతి...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3)**

తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని..గౌరవించాలని సూచించారు.నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని,సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన హెూం గార్డు ఆర్. రాజయ్య.

### పూల మాల వేసి,శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికిన కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3 )**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ట్రాఫిక్ విభాగం నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆర్. రాజయ్య దాదాపు 30 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి మంగళవారం నాడు పదవి విరమణ పొందారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) మోడెం సురేష్ మరియు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారిణి కి ఆర్థిక సహాయం అందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కొడిమ్యాల:డిసెంబర్ 3(తెలుగు వెలుగు).హర్యానా రాష్ట్రంలో డిసెంబర్ 7 నుండి 11 వరకు నిర్వహించబడనున్న జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కబడ్డీ పోటీలలో ఎంపికైన కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థిని భూక్య గంగోత్రి ని అభినందిస్తూ ప్రోత్సహకము గా 5000 రూపాయల నగదును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశానుసారం చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ మంగళవారం విద్యార్థినికి అందజేశారు. ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక కావడం సంతోషదాయకమని జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది రావాలని, చొప్పదండి నియోజకవర్గం పేరు నిలపాలని మోడల్ స్కూల్ పాఠశాలకు, పెద్దలకు పేరు తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ విద్యార్థినితో అన్నారు.ఆర్థిక ప్రోత్సాహం అందించిన చైర్మన్ మహేష్ కు గంగోత్రి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య,పి.డి.అనూప్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, సత్యానందం ఉపాధ్యాయ బృందం ఉన్నారు.



## భవిత సెంటర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ

### -ఎన్.శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలో గల భవితా సెంటర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థుల ఎదుర్కొంటున్న వైకల్య సమస్యలపై అవగాహన, ప్రపంచంలో వైకల్యాలున్న వ్యక్తుల విజయాలను చెప్పడం జరిగిందని,విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి,విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగిందని, మండలంలో ఏదైనా గ్రామంలో వైకల్యాలున్న విద్యార్థులను భవితా సెంటర్ లో చేర్పించాలని తెలిపారు, జి.హెచ్.ఎస్ హెచ్.ఎం ఉమారాణి మాట్లాడుతూ ఎన్జీవోస్ ద్వారా భవిత సెంటర్ కు తగు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మోసిన్,భవిత సెంటర్ టీచర్ లాయిక్,సిఆర్పి రాజేశ్వర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.





# వినతి పత్రం అందజేత ఆశా వర్కర్లు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

ఆశాలకు లెప్రసి, పల్స్‌పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని కోరుతూ పి హెచ్ ఎన్ ఎం మల్లీశ్వరి కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లెప్రసి సర్వే చేయాలని ఆశాలకు జిల్లా అధికారులు చెప్తున్నారు. వెంటనే లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్లు కూడా ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని లెప్రస్, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని కోరుతున్నాము.రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు, 2024లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు చేసిన లెప్రసి డబ్బులు, 2024లో చేసిన పల్స్పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశాలకు చెల్లించలేదు. ఈ అంశం పైన కమీషనర్ ఆఫీస్లో సంబంధిత అధికారులను మా యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు లెప్రసి 2 సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలమైందని, సర్వేకు ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని తెలియజేస్తూ మాకు బడ్జెట్ వివరాలతో కూడిన సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ ఆర్డర్ కాపీలు తీసుకొని అన్ని జిల్లాల్లో మా నాయకత్వం జిల్లా %ఎప్త్రశీ% అధికారులను కలిసి పెండింగ్ లెప్రసి సర్వే డబ్బులు చెల్లించాలని కోరారు. దీని పైన జిల్లా అధికారులు స్పందిస్తూ మాకు పై నుండి డబ్బులు రాలేదని, ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు ఇచ్చినట్టు కాదని అంటున్నారు. ఈ అంశాన్ని రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులకు తెలియజేశాము. రాష్ట్ర అధికారులు స్పందిస్తూ జిల్లా అధికారులు చెబుతున్నది. కరెక్ట్ కాదని, మేము పంపించింది వాస్తవమని అంటున్నారు. ఈ రెండింటి. మధ్య రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు గందరగోళానికి గురవుతున్నారు. పైగా రెండు సంవత్సరాల నుండి చేసిన లెప్రసి సర్వే



మరియు 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాక ఆశాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తూ, ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రస్ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయమని ఆశా వర్కర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంతచారి

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 03**

మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు కొనియాడారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతి పురస్కరించుకొని నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో.. ఆనాటి సమైకాంధ్ర పాలకులు ఉద్యమకారులను తీవ్రంగా అణచివేస్తున్న సమయంలో.. తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచులు సంగప్ప, రాజు, నాయకులు గోపాల్, శివ, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, రాజు తదితరులు ఉన్నారు.



## ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

### మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3**

గాంధీజీ సిద్ధాంతాలను ఆసాంతం నమ్మడమే కాకుండా వాటిని ఆచరించి అనుసరించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం బాబూ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన జారీ చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీతో కలిసి నడిచిన ఏకైక వ్యక్తి రాజేంద్రప్రసాద్ అని ఆయన పేర్కొన్నారు. అటు స్వాతంత్ర్య పోరాటానికి, ఇటు ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా నిలిచారని ఆయన కీర్తించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధేయవాదే కాకుండా గొప్ప మానవతావాది కూడా ఆయన అభివర్ణించారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బాబూ రాజేంద్ర ప్రసాద్ రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఎన్నికవడం అత్యంత అరుదైన విషయమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్ గొప్ప మేధావి అని, ఆయన మేధస్సు, ఆదర్శవంతమైన జీవితం ఎందరినో ప్రభావితులను చేశాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.ఆ మహనీయుని నిరాడంబరత,నిబద్ధత మ్యాంక్ ఆదర్శం కావాలని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అందించిన సహకారం ప్రశం



## మృతి చెందిన బాధితకుటుంబానికి ఆర్థిక అందజేత

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం భోజ్య తాండ గ్రామపంచాయతీలో అనారోగ్యం బాగోలేక, రాట్ల రాంజ్యా, మృతి చెందడం జరిగింది ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి రాజు నాయక్ మాజీ సర్పంచ్ ద్వారా 5000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గోల్య టిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, సురేష్, శీను, గోపాల్, సూర్య,తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు...

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 3. (తెలుగు వెలుగు ప్రతినిధి):-**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన భద్రాద్రి జిల్లా జోనల్ ఆఫీసర్ కె స్వరూప రాణి. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు మద్యం పానం సేవించినట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తపై స్పందించారు. ఈ సంవత్సరం మే నెలలో జరిగిన ఇంటర్ విద్యార్థుల సప్లిమెంటరీ పరీక్షలు కోసం వచ్చిన విద్యార్థులు ఓ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని మద్యం సేవించినట్లు పాఠశాల సిబ్బంది ద్వారా తెలియడం జరిగిందన్నారు. గతంలోనే మద్యం సేవించిన విద్యార్థులను పాఠశాల నుంచి టి సి ఇచ్చి ఇంటికి పంపించడం జరిగిందన్నారు.నేడు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి డ్రగ్స్, మద్యం, ముత్తు పదార్థాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు తమపై పెట్టిన నమ్మకానికి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సంఘటనపై మీడియా వివరణ కోరగా గతంలో జరిగిన సంఘటన వాస్తవమేనని మద్యం సేవించిన విద్యార్థులకు టీ సీ ఇచ్చి ఇంటికి పంపించడం జరిగిందని జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి తెలిపారు. అలాంటి సంఘటనలు పునఃరావృతం కాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విద్యార్థుల పై ఎప్పటి కప్పుడు నిరంతరం పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నట్లుగా జోనల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిచ్చడి రాధాకృష్ణమూర్తి, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి

### ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం..

### పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 03**

మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నారాయణఖేడ్ అన్నారు. మంగళవారం రోజున శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ ముందు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తిని నింపారని కొనియాడారు.ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుస్తుందన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన

### డిప్యూటీ తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వర్లు....

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 3: (తెలుగు వెలుగు ప్రతినిధి):-**

జిల్లా కలెక్టర్ , డి ఎస్ ఓ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను డిప్యూటీ తాసిల్దార్ ఎన్ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ చేశారు.ఎస్ టి , బిసి బాలుర వసతి గృహం,సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లను తనిఖీ చేశారు. పాఠశాలలలో మెనూ ప్రకారం విద్యార్థులకు కోసం తయారు చేస్తున్న ఆహారాన్ని పరిశీలించి, వంట వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్ నిల్వ ఉన్న బియ్యాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పలు పాఠశాలలు బియ్యం సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహార నాణ్యత విషయంలో కానీ, బియ్యం రికార్డులు నిర్వహణలో సక్రమంగా అమలు చేయకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చిన్న గొట్టిముట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రహీం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడినవీన్ గుప్తా గారు వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సహాయం అందజేసి ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సయ్యద్ ఎజాజ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేలు రూపాయలు ( 5000) ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుమ్మడి కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు(5000) ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్న గొట్టిముట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రహ్లాద్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ చందర్రావు పటేల్, షేకలి,ఎత్తే శ్యామ్, అల్తాఫ్, జనార్ధన్, హరికృష్ణ, గఫూర్, అబ్బాస్, ఫిరోజ్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందేయత

ప్రముఖ సంఘ సేవకులు

తాజా మాజీ జెడ్పిటిసి పెబ్బే మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట గ్రామానికి చెందిన పెద్దకొల్ల సంజీవ్ అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని. తెలుసుకున్న ప్రముఖ సంగసేవకుడు శివంపేట తాజా మాజీ జడ్పీటిసి పబ్బా మహేష్ గుప్తా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 10.000 వేల రూపాయలు అందజేశారు తాజా మాజీ జడ్పీటిసి మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆ కుటుంబానికి ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య సీనియర్ నాయకులు బసంపల్లి రాములు గౌడ్ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ వర్డు సభ్యులు వంజరి కొండల్ కుంట రాజు పంబాల సంతోష్ కుంట లింగం చింతకింది పోచయ్య పెద్దకొల్ల రాములు మల్లేష్ ప్రవీణ్ నవీన్ ప్రశాంత్ వంశీ రవి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## మీ సేవ బెల్లంపల్లి నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్షుడుగా బోడ సతీష్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 3**

మంచిర్యాలలోని సున్నంబట్టివాడ లయన్స్ క్లబ్ లో తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు.తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్,ప్రధాన కార్యదర్శి మొహిద్,జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ల సమక్షంలో పలు సమస్యల పై చర్చించి అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా బోడ సతీష్ ఎన్నికయ్యారు.




# కనీస వేతన చట్టం అమలుకు కృషి

-పట్టభద్రులకు భాసటగా ఉంటా.

-గ్రంధాలయాలను బలోపేతం చేస్తా..

-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ( ఎంబీఎస్) మినిమమ్ బేసిక్ శాలరీ కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు..మంగళవారం జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్, భీర్ పూర్ మండలాల్లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కొరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులుజారికి కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.. వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానాని అన్నారు...కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారు వాపోతున్నారని, వారికీ ఎం టి ఎస్ అమలు తో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. విద్య రంగం నుండి వచ్చిన తనకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ట భద్రుల సమస్యల పై పూర్తిగా అవగాహనా ఉందని... వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తానని హామీ ఇచ్చారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు..ఓటు నమోదు కు డిసెంబర్ 09వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..




# 6 అబద్ధాలు..66 మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

-హామీల అమలుపై కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలి

-రేవంత్ ను ప్రశ్నించే వారంతా మానవ మృగాలేనట..!

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ కు సంబంధాలు

-బిజెపి నేతలు జన్నె మొగిలి, మోరే రవీందర్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 3**

కాంగ్రెస్ పార్టీది గ్యారంటీల గారడీ అని, ఎన్నికలకు ముందు అమలు కానీ హామీలిచ్చి, ఎన్నికల తర్వాత గారడీ చేస్తోందని బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ఘాటు విమర్శలు చేశారు. మంగళవారం బిజెపి మొగుళ్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు నిలదీయాలని, ఎన్నికల హామీలపై ముఖ్యమంత్రి రేవంత్ ను ప్రశ్నించే వారంతా ఆయన దృష్టిలో మానవ మృగాలేనట అని అంటూ వారు చురకలాంటించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలో కనీసం అవగాహన లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు



తాము అది చేశాం..ఇది చేసాం అని చేస్తున్న నేతల ప్రసంగాలను ప్రజలలో ఎండగట్టేందుకు బుధవారం మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం గ్రామం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని, ఈ ర్యాలీ మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి టేకుమట్ల, చిట్యాల మండలాలకు ఈ రెండు మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి చిట్యాల మండల కేంద్రానికి ఈ ర్యాలీ చేరుకుంటుందన్నారు. 6 గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ దగాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ బైకు ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ పార్టీ సంబంధాలు పెట్టుకుని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎదగకుండా అడ్డు

## దాతల సహకారంతో వైద్యానికి నగదు అందిస్తున్న సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్

**తెలుగు వెలుగు డిసెంబరు 3 ఆదిలాబాద్ బ్యూరో**

కొమరాంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామానికి చెందిన పుట్టుకతో రెండు కళ్ళు కోల్పోయిన రామగిరి బాబురావు ప్రమాదవాషత్తు కాలుజారి కిందపడి నడుముకు, పాదముకు బలమైన గాయము అయినందున నడవలేని స్థితిలో ఉన్నందున, నిరుపేద కుటుంబానికి చెందిన కావడంతో దాతల సహకారం తో సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్, చౌదరి గుండయ్య, కారోబార్ తోరె గోపాల్ నగదు 6000 రూ,,జామచేసి బాబురావుకు అందించి వైద్యం చేయించటానికి కాగజనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు చప్పిడి ప్రకాష్ తీసుకుపోవటం జరిగింది.ఈ సందర్భంగా మాటాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరుతున్నాము. బాబురావు ను హాస్పిటల్ కు తీసుకుని పోయినందుకు ప్రకాష్, గుండయ్య, గోపాల్ లను గ్రామస్తులు హర్షం వ్యకం చేశారు ఫోన్ పే , గూగుల్ పే నెంబర్ 9440617852.



## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 3**

**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి**

ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మధ్యాహ్నం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**వికలాంగులకు చేయూత నివ్వాలి**

సమాజంలో మనతోపాటు కలిసి జీవిస్తూ మనతో సమానంగా పోటీపడుతూ ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తున్న వికలాంగులకు సాటి మనుషులుగా మనమంతా తగిన చేయూతనివ్వాలని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి కోరారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో కూడా అన్ని వర్గాల ప్రజలతో పాటు వికలాంగులకు సైతం సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అన్నదానం చేసే అవకాశం దొరకడం ఆనందంగా ఉందని అన్నారు.

**అన్నదానంతో చేయూతనిద్దాం**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు,జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి,కాడపాక మహేందర్, ఎస్ డి షాహిన్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.




## శక్తి అభియాన్ జాతీయ సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన

ఆత్రం సుగుణక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 03**

ఈనెల 4 నుంచి మూడు రోజులపాటు మావల గ్రామంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించనున్న శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ జాతీయ సదస్సు ఏర్పాట్లను మంగళవారం ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ, తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, జాతీయ కోఆర్డినేటర్ సౌజన్య, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్ తదితరులు పాల్గొంటారని సుగుణక్క పేర్కొన్నారు. సదస్సులో భాగంగా ఈనెల 5న ఆదిలాబాద్ రూరల్ మండలం కండలా గ్రామంలో ఇందిరా ఫెలోషిప్ సభ్యులు పర్యటించి మహిళల హక్కులు, వారిని రాజకీయాల్లో ప్రోత్సహించడంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షుడు శేఖర్ తదితరులు వున్నారు.



## ప్రజా ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమమునకు ఆహ్వానము

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 03**

రెబ్బెన: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని కె కె గార్డెన్స్ లో ప్రజా ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా అట్టహాసంగా ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమమును తేదీ: 04-12-2024 బుధవారం ఉదయం 10-00 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించటం జరగుతుంది. సభకు అతిధులుగా ఆదిలాబాద్ ఎంఎల్సీ శ్రీ దండే విఠల్ , కొమురంభీమ్ ఆసిఫాబాద్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వాప్రసాద్ రావు, కార్యక్రమ సమన్వయకర్తలు రాష్ట గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మెన్ తిరుపతి, పెద్దలు శ్రీ బెల్లయ్య నాయక్, ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ అజ్మెర శ్యామ్ నాయక్ హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పార్టీ శ్రేయోభిలాషులు హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్ విజ్ఞప్తి చేశారు.





# ఈనెల 7న జరిగే ఆటో బంద్ ను జయప్రదం చేయండి:

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 03**



రెబ్బెన: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలి, ఆటో డ్రైవర్లకు రూ. 12000 /- ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలి. ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 7న ఒక రోజు ఆటో, టాక్సీ, వ్యాన్, క్యాబ్ ల రాష్ట్ర బంధును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. మంగళవారం రోజున కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల ఆటో డ్రైవర్ల సమావేశం రెబ్బనాలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై, ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును వెంటనే అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు రూపాయలు 12000 /- ఇస్తానన్న హామీని నెరవేర్చాలని, ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆటో ర్యాలీ నిర్వహించబడుతుంది, అందుకుగాను అన్ని ఆటోలు, ఆటో ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన ద్వారా తెలియజేయాలని ఆటో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది, మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల కు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కనుక ప్రభుత్వం తక్షణమే ఆటోడ్రైవర్ కార్మికులను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోకుండా చూసుకోవాలని మహిళలకు ఉచిత ప్రయాణ%శీ% మేము వ్యతిరేకం కాదు కానీ, మా పొట్ట కొట్టడం కూడా సరైన పద్ధతి కానందున మా ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ల ద్వారా ఆటోలు ప్రభుత్వమే కొనిచ్చి, రూపాయలు 12000 ఇచ్చి ఆటో కార్ డ్రైవర్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలనిఆటో ర్యాలీ నిర్వహించబడుతుంది, అందుకుగాను అన్ని ఆటోలు, ఆటో ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన ద్వారా తెలియజేయాలని ఆటో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది, మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల కు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కనుక ప్రభుత్వం తక్షణమే ఆటోడ్రైవర్ కార్మికులను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోకుండా చూసుకోవాలని మహిళలకు ఉచిత ప్రయాణ%శీ% మేము వ్యతిరేకం కాదు కానీ, మా పొట్ట కొట్టడం కూడా సరైన పద్ధతి కానందున మా ఆటో కార్మికులకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్ల ద్వారా ఆటోలు ప్రభుత్వమే కొనిచ్చి, రూపాయలు 12000 ఇచ్చి ఆటో కార్ డ్రైవర్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటర్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని ఆటో డ్రైవర్ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిన్న ఆటో డ్రైవర్లకు 6000 పెన్షన్ మంజూరు చేయాలని, ఆక్సిడెంట్ 10 లక్షల నష్టపరిహారం, సహజ మరణానికి కూడా 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, డ్రైవర్లందరికీ ప్రభుత్వం యూనిఫామ్ ఉచితంగా ఇవ్వాలని, ఈ సమావేశంలో రెబ్బెన మండలం ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు బి నరసింగరావు, రాజ గౌడు, వెంకటేశ్వర్ గౌడు, కిషోర్, మహేష్, నారాయణ, జగన్, శ్రవణ్, రవి, శ్యాం, ప్రసాద్, మల్లేష్, మోహన్, చోటు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంప్ ను..స్పెషల్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలి

### -ఎంఈవో లింగాల కుమారస్వామి

**తెలుగు వెలుగు ప్రతినిది డిసెంబర్ 03**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఎమ్మార్సీలో అంతర్జాతీయ దివ్యంగా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలల నుండి దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మొగుళ్లపల్లి ఎంఈవో లింగాల కుమారస్వామి వారినుద్దేశించి మాట్లాడారు. దివ్యాంగ పిల్లలు చాలా ప్రత్యేక నైపుణ్యాలు కలిగి ఉంటారని, తధానుగుణంగా వారికి తార్ఫీదునిస్తే వారు ఉన్నతంగా ఎదగగలుగుతారని, అదేవిధంగా వివిధ రంగాలలో రాణిస్తారని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే మన ఎమ్మార్సీలో ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంప్ ను, పిల్లలకు ప్రత్యేక విద్యాపరమైన అంశాల కోసం స్పెషల్ టీచర్ల యొక్క సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం దివ్యాంగ పిల్లలకు ఆటలు నిర్వహించి, వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, మొగుళ్లపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఎమ్మార్సీ సిబ్బంది చంద్రమౌళి గౌడ్, వేణు, బి సదయ్య, జె కవిత, వసంత, అనిల్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## హాస్టల్ నిర్మాణం కోసం భూమి కేటాయించాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ తాండూర్ మండల ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 3 మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మహత్మా జ్యోతిబ్యాపుల్లె బాలుర విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం వసతి కొరకు 20 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలి నీ తాండూర్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ అనత్రం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో మహత్మా జ్యోతిబాపులే బాలుర పాఠశాల నడుస్తుందని ఈ ఒక్క పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు 440 మంది విద్యార్థులు ఉన్నారని సరైన సదుపాయాలు లేక ఇంటర్ చదివే విద్యార్థులు ఇక్కడ అడ్మిన్ 35 మంది చెన్నూర్ చదువుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేడ్ పాఠశాలలు భూమి పూజ చేసారు అలాగే మంచిర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లక్షట్ పేట్ లో సమ్మికృత గురుకుల పాఠశాల కొరకు భూమి పూజ సైతం చేయడం జరిగింది జిల్లాలో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ అధికారులు చొరవ తీసుకొని ఇంటిగ్రేట్ స్కూల్ తాండూరులో ప్రారంభించాలని తెలుగుదేశం పార్టీ తరఫున అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు



## ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈవో బానోత్ రవీందర్ నాయక్ కుస్టాపర్స్ ఘన సన్మానం

**(తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 3)**

హనుమకొండ జిల్లా అడ్వకేట్ కాలనీ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ స్ సీఈవో రవీందర్ నాయక్ నీ ఆఫీస్ స్టాఫర్స్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య నాయకులు మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ జైంట్ కలెక్టర్ పర్సనల్ ఎస్పీ ఆర్డిఓ ఎస్సీలు డి ఈ మొదలైన డిపార్ట్మెంట్స్ వారు రియల్ ఎస్టేట్ రంగంలో చిన్న వయసులోనే బంజారా లో రియల్ ఎస్టేట్ రంగంలో అంచలంచలుగా ఎదుగుతున్న రవీందర్ ను సన్మానించడం జరిగిందని ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ స్టాఫర్స్ శాలువా బొకే స్వీట్ బాక్సులతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణ ప్రసాద్,భాస్కర్ రెడ్డి, జిఎం లావుడియా రాజు నాయక్,లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జిఎం అశోక్, డి జి ఎం భూక్య, మోహన్, తిరుపతి,నాయక్ సుమన్ నాయక్ టెలికాలర్స్ భావన,ప్రవళిక వంట సెక్షన్ మానస, అకౌంటెంట్ అనిల్,ఏజీఎం ఎంఎం మొదలైన వారు పాల్గొని రవీందర్ నాయక్ ని శుభాకాంక్షలు తెలియజేశారు. నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ రవీందర్ నాయక్.



## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన మోహీద్ పటేల్ .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 03**

నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ మంగళవారం రోజున హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ చైర్మన్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో నారాయణఖేడ్ పట్టణానికి ముస్లిం స్మశాన వాటిక కోసం భూమిని కేటాయించాలని మోహీద్ పటేల్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ను కోరారు.



## డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3)**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని,అనుమతి తీసుకున్నట్లయితే ఆ మేరకు భద్రతాపరమైన చర్యలను చేపడతామని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## ప్రభుత్వపరంగా ఫీజు తిసుకోవలి వి.జె.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్

**తెలుగు వెలుగు ఉమ్మడి బ్యూరో డిసెంబర్ 3**

నిర్మల్:- జిల్లాలోని ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వపరంగా ఉండాల్సిన వార్షిక ఫీజు ప్రభుత్వం నియమించింది కన్నా మూడు రేట్లుగా వసూలు చేస్తున్న ఉన్న అధికారులు ఎవరి పట్టించుకోవడం లేదు ఈ ఫీజులు కట్టడానికి విద్యార్థులు తల్లిదండ్రులు నానావాసులు పడి అపోసప్పు తీసుకొచ్చి ఫీజు కడుతున్న వేళ ఎవరైతే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారో జూనియర్ కళాశాల యజమానియాపే కేసు నమోదు చేయాలని కోరారు విద్యార్థి జన సమితి (వి.జె.ఎస్) డిమాండ్అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల సిబ్బందిపై చర్యలు తీసుకొని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఫీజు 700 ఉన్న స్థానిక నిర్మల్ జిల్లాలో అధిక ఎగ్జామ్ ఫీల్ వసూలు చేస్తున్నారు దీనిపైన విద్యార్థి దిన సమితి రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ 1600 నుంచి 1800 వరకు వసూలు చేస్తున్నారు కావున జిల్లా ఇంటర్ అధికారి చూసి చోడినట్టు వ్యవహరిస్తున్నారు అని వారు ప్రకటనలో తెలిపారు.




## బెజ్జూర్ లో 20, కాగజ్ నగర్ లో 80 కెమెరాలతో పెద్ద పులి కోసం గాలింపు

### : డిఎఫ్ఓ నీరజ్ కుమార్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 03**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి కదలికలపై డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ స్పందించారు. పెద్దపులి మహారాష్ట్ర వెళ్లిపోయిందని భావిస్తున్నామని ఆయన తెలిపారు. సోమవారం డీఎఫ్‌వో మీడియాతో మాట్లాడుతూ, పెద్ద పులి కోసం తమ బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఏరియాలో సంచరించిన పెద్దపులి మహారాష్ట్రకు చెందినదిగా భావిస్తున్నట్లు అటవీశాఖ అధికారి ఒకరు తెలిపారు. పెద్ద పులి కోసం తమ బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని అధికారి తెలిపారు. పెద్దపులి జాడ కోసం మూడు రోజులుగా అడవిలో 20 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. అయితే చీలపల్లి, ఆరగూడ వైపుగా మహారాష్ట్రకు వెళ్లినట్లు గుర్తించామని పేర్కొన్నారు. మహారాష్ట్ర అంతర్గాంలో తాజాగా ఓ పశువుపై పులి దాడి చేసిందని చెప్పారు. మహారాష్ట్రలో పశువుపై దాడి చేసిన పులి కాగజ్‌నగర్‌లో కనిపించిన పులి ఒక్కటే అని తాము భావిస్తున్నామని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని 15 గ్రామాల్లో అధికారులు 163 సెక్షన్ విధించారు. కవ్వాల్ అభయారణ్యంలో నాలుగేళ్లలో పులుల సంఖ్య అనుహ్యాంగా పెరిగిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. అందుకే ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నవంబర్‌లో సహజంగా మగ ఆడ పులులు జతకట్టే సమయం అని, అందులో భాగంగా పులులు సాధారణం కంటే తమ జోడు కోసం అడవిలో ఎక్కువ దూరం ప్రయాణం చేస్తుంటాయని అధికారులు చెప్పారు. కొన్ని సందర్భాల్లో అడవిని దాటి చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ సంచరిస్తూ ఉంటాయని వెల్లడించారు. ఈ సమయంలో పులులు సహజంగా కొంత ఉద్రేకంతో ఉంటాయని తెలిపారు.తమ తోడును వెతుకునే క్రమంలో పులులు చురుకుగా తిరుగుతూ ఉంటాయని, అందుకే నవంబర్, డిసెంబర్‌లో పులి దాడులు పెరుగుతున్నాయని అధికారులు వివరించారు.



# అవకాశం ఉన్నా ఆసుపత్రిని తరలించ లేని చేతగాని ఎమ్మెల్యే...

## ఏ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి



ఇప్పుడు బస్తీ దవాఖానాలో వసతులు, మందుల గురించి మాట్లాడుతున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో గత పది సంవత్సరాలుగా లక్షల రూపాయలు కిరాయి కట్టుకుంటూ నేటికీ అద్దె భవనంలో నడుస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కనే ఉన్న మోడల్ మార్కెట్ భవనంలోకి తరలించాలన్న సోయి లేకుండా, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా, ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నాడని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో జరిగిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల కంటే ముందు మోడల్ మార్కెట్ భవనంలోకి ఓల్డ్ బోయిన్పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలిస్తామని స్థానిక ప్రజలకు మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యే ఎందుకు సీరియలు చేపట్టలేదు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేటు భవనంలో నుండి ఆసుపత్రిని తరలిస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి ఓట్లను దండుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈరోజు కొత్తగా బస్తీ దవాఖానాల్లో హంగామా చేస్తూ మందులు, వసతులు లేవు అంటూ బస్తీ దవాఖానాలో పని చేస్తున్న ఆశ వర్కర్లను "నెల నెలకు జీతాలు తీసుకోవాలి కంపల్సరిగా, పని లేకపోతే సప్పుడు చెయ్యకుండా ఇండ్లలో కూర్చోవాలి కానీ ఇలా మీరు ఏమీ పని చేయకుండా నెల నెల ఇలా జీతాలు తీసుకోవడానికి వస్తున్నారు అంటూ హీనంగా మాట్లాడిన కూకట్పల్లి ఎమ్మెల్యేకు ఇది తగునా అని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదు, ఎమ్మెల్యేగా నువ్వు ఆడిందే ఆట పాడింది పాటగా నడిచింది, అప్పుడు అధికారం నీ చేతుల్లో ఉంది, అధికారులంతా మీ మాటకు ఒక ఆసుపత్రిని ఒక భవనంలోకి తరలించలేకపోయావు, నీకు ఎందుకు చేతకాలేదని తీవ్రంగా విమర్శించారు. ఒక ఎమ్మెల్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరో భవనంలోకి తరలించడం సాధ్యపడకపోతే, ఆసుపత్రిలో చిన్న చిన్న మందు బిళ్ళలు సరఫరాలో ఆలస్యం జరిగి దొరకపో దొరకపోవడాన్ని ఎమ్మెల్యే భూతద్దంలో పెట్టి చూడటం హాస్యాస్పదాన్ని కలిగిస్తుందని యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

# నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం:

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యమని గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి ప్రాంతాన్ని ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శివానగర్ లో రూ.65 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సమర్ధవంతంగా నెరవేర్చినందుకే మూడోసారి హ్యాట్రిక్ అవకాశం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలోనే భారీ మెజార్టీ అందించిన నియోజక వర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందే ఉందని,ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులను ప్రజలు ఆరాధిస్తారన్నారు.అలాగే ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం,సొంత వ్యాపారాల అభివృద్ధి కోసం,కుటుంబ వ్యాపార అభివృద్ధి కోసం,పార్టీలు మారుతూ నేడు ప్రజల ముందు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రేలాపనలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు.దాదాపు 90% పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేస్తానని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ డివిజన్లో రాజకీయాలకతీతంగా ప్రతి ప్రాంతాన్ని ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,నాయకులు బాబు గౌడ్,మల్లేష్ గౌడ్,పాపిరెడ్డి,కిరణ్ చారి,విఠల్ ముదిరాజ్,శివానగర్ వాసులు వెంకటేశ్వర్ రెడ్డి,రాజేశంగౌడ్,మహిళా నాయకురాళ్ళు సరస్వతి,శాంత,లక్ష్మి,ఫరానా బేగం తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక వ్యక్తి కెసిఆర్...

## ఎమ్మెల్యే కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ పెంచుతూ నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్ పల్లి నియోజక వర్గంలోని కే.పి.హెచ్.బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను , వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. జిహెచ్ఎంసి వారు అందించే త్రీ వీలర్ సైకిల్ వికలాంగులకు ఇబ్బందికరంగానే ఉంటాయని అధికారులు వీలైతే మోటార్ వాహనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. వీలైతే రాబోయే సంవత్సరం మరికొంతమంది వికలాంగులకు మోటార్ సైకిల్ ను అందిస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కాదు.. పోలీస్ రాజ్యం :

## బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్

హైదరాబాద్, డిసెంబర్ 3తెలుగు వెలుగు:

సీఎం రేవంత్ ఏడాది కాలంలో ప్రజలు చూసింది ప్రజా పాలన కాదు.. పోలీసు రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. 317 జీవోను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో నెరవేరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 317 జీవోపై వేసి కేబినెట్ సబ్ కమిటీ ఆరు నెలల తర్వాత ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని అన్నారు. స్థానికత అంశాన్ని సబ్ కమిటీ పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. ఈ నివేదికపై ఉద్యోగ సంఘాలు కూడా నిరసనలు తెలుపుతున్నాయని అన్నారు. ఖాళీలను బట్టే ఉద్యోగుల బదిలీలు ఉంటాయని సబ్ కమిటీ నివేదికలో పేర్కొనడం హాస్యాస్పదమని దేవీ ప్రసాద్ అన్నారు. 317 జీవో బాధితులు సీఎంవో చుట్టూ తిరుగుతున్నా ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. వెంటనే లోపాలను సరిదిద్ది 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్గా పనిచేసిన మహేందర్ రెడ్డి ఇచ్చిన ప్రకటన ఉద్యోగ నియామకాల పై బీఆర్ఎస్ చేస్తున్న వాదనను బలపరుస్తోందని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప రేవంత్ రెడ్డి కొత్తగా చేసిందేమి లేదని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లను రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని దేవీప్రసాద్ విమర్శించారు. కనీసం రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు వాళ్ళకు దక్కాల్సిన బెనిఫిట్స్ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. మూడు వేల కోట్లకు పైగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. డీఏలు, పీఆర్సీలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని విమర్శించారు. హెల్త్ కార్డుల ప్రస్తావనే లేదని.. చాలామంది ఉద్యోగులకు మొదటి తారీఖుకు జీతాలు రావడం లేదని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎవరు బద్నామ్ చేయడం లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలే రోడ్ల పైకి వస్తున్నారని తెలిపారు. మీరిచ్చిన హామీలను నెరవేర్చినా మేము ఆందోళన చేస్తే ప్రజలే మమ్మల్ని తప్పుబడుతారన్నారు. ప్రధాన ప్రతిపక్షం గా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్



నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై సంబురాలు చేస్తున్నారని.. రేవంత్ రెడ్డి ఏడాది తీసుకొచ్చింది ప్రజా పాలన కాదని.. పోలీసుల రాజ్యమని విమర్శించారు. నక్సలైట్లు ఉండాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్కౌంటర్లు చేయిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎన్ని నిర్బంధాలు పెట్టినా తాము నిద్రపోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# కళాభారతిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తెలుగు వెలుగు ప్రతినిధి

కళాభారతిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆధునీకరించిన సందర్భంగా ప్రదర్శనలు బిబిహాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్.. తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 3 సరికొత్త హంగులతో కొత్త రూపు సంతరించుకున్న కళాభారతి ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రైతే రాజు నాటక ప్రదర్శన అలరించాయి.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో మూతపడిన కళాభారతిని ఆధునీకరించారు.మంగళవారం ఉదయం ప్రారంభోత్సవం జరగగా సాయంత్రం వేళ సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. రైతే రాజు నాటక ప్రదర్శన అందరినీ ఆలోచించేలా చేసింది.అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కమిషనర్ స్వరూపారాణి, కళాకారులు రొడ్డ యాదగిరి, కృపాదానం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాటంలో శ్రీకాంత్‌చారి సేవలు ఎనలేనివి : హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 3తెలుగు వెలుగు:

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. జోహార్ శ్రీకాంతాచారి అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ గారి అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళి. 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేతలు ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులు చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతా చారి.. కేసీఆర్ అరెస్టు నిరసనగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అగ్నికి ఆహుతి అవుతూనే జై తెలంగాణ అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినాదాలు చేశారు. 80 శాతానికిపైగా కాలిపోయిన ఆయనను పోలీసులు, ఉద్యమకారులు సమీపంలోని దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోదకు తీసుకెళ్లారు. రెండు రోజుల తర్వాత ఉస్మానియా దవాఖాను తరలించారు. అక్కడి నుంచి అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 3న శ్రీకాంతా చారి అమరుడయ్యారు.



# నేను ఆరోగ్యంగానే ఉన్నా ఏక్‌నాథ్ షిండే

ముంబై, డిసెంబర్ 3తెలుగు వెలుగు:

తాను ఆరోగ్యంగానే ఉన్నానని, కేవలం వైద్య పరీక్షల కోసమే ఇవాళ ఆస్పత్రికి వెళ్లానని మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులవుతున్నా కొత్త సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతున్న వేళ ఆయన ఆస్పత్రిలో చేరడం పలు అనుమానాలకు తావిచ్చింది. సీఎం పదవిని బీజేపీకి వదులుకోవడం ఇష్టం లేకనే షిండే డ్రామాలు ఆడుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రి నుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ ప్రకటన చేశారు. కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రిలో చేరానని చెప్పారు. కాగా మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కుతుందని, సీఎంగా ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖాయం చేసిందని వార్తలు వినిపిస్తున్నా.. ఈ వార్తలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం పదవిపై బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇటీవల ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో ఫడ్నవీస్‌కు సీఎం పదవి పక్కా అనేది తేలిపోయింది. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుధవారం మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై సీఎంను ఎన్నుకోనుంది. ఈ సమావేశానికి గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బీజేపీ కేంద్ర పరిశీలకులుగా హాజరుకానున్నారు.



# మహారాష్ట్రలో ఆశ్చర్యకర రాజకీయ పరిణామాలు

## "షిండే మళ్లీ సీఎంగా రావాలి" అంటూ బ్యానర్లు

బాంబే,డిసెంబర్3 తెలుగు వెలుగు ప్రతినిధి

మహారాష్ట్రలో గురువారం నాడు నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి ఓవైపు ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ, సీఎం పదవి విషయంలో అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్ నాథ్ షిండే... వీలైతే మరో డిప్యూటీ సీఎంగా అజిత్ వార్... ప్రస్తుతానికి ఈ సమీకరణం ప్రచారంలో ఉంది. బీజేపీ హైకమాండ్ చెప్పిన మాట వింటానని ఏక్ నాథ్ షిండే చెబుతున్నప్పటికీ, షిండేనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని బ్యానర్లు వెలిశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదొక ఆసక్తికర పరిణామం. తాజాగా ఛత్రపతి శంభాజీ నగర్ లో షిండే బొమ్మతో భారీ బ్యానర్లు, హోర్డింగ్ లు దర్శనమిచ్చాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలంటూ ఆ బ్యానర్లపై పేర్కొన్నారు. అంతేకాదు, షిండేను 'మరాఠా సర్దార్' అని అభివర్ణించారు. ఔరంగాబాద్ లోని జాల్నా రోడ్ లో ఉన్న బాంబే హైకోర్టు బెంచ్ సమీపంలోనూ బ్యానర్లు కనిపించాయి. వీటిని సకల్ మరాఠా సమాజ్ అనే సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ గత కొన్నాళ్లుగా మరాఠా రిజర్వేషన్ల కోసం పోరాడుతోంది.



తెలుగు-వెలుగు
04 బుధవారం డిసెంబర్ 2024

# కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సు అభివృద్ధి:

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కొలను హన్మంత్ రెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన సంబరాలలో భాగంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గురుమూర్తినగర్ లో కాంగ్రెస్ శ్రేణులతో ఆయన పర్యటించి జెండాను ఆవిష్కరించారు.మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలో 6 పథకాల లో భాగంగా అందిస్తున్న రైతుభరోసా,గృహజ్యోతిపథకం,ఉచిత బస్సు ఆర్టీసీ ప్రయాణం పేదప్రజలకు అండగా ఆరోగ్య శ్రీ పథకం,10 లక్షలకు పెంచుతు పేద ప్రజలకు సహాయంగా కాంగ్రెస్ నిలుస్తుందఅన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కటకం జయరామ్,డివిజన్ అధ్యక్షులు బుయ్యని శివ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య(కాక), రవీందర్ గుప్తా,ఎండి.ఉస్మాన్,తైలం శ్రీనివాస్,గురువారెడ్డి,హమ్మీ రెడ్డి,పద్మ రావు,శ్యామ్ బాబు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి,కార్యకర్తలు పాల్గొన్నారు..



# అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటే ప్రజా పాలన సాధించినట్టే:

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లను అందజేసి పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులను సన్మానించారు.అనంతరం స్వానిధి స్వయం సహాయక బృందానికి రుణంగా మంజూరుచేసిన 2 కోట్ల 37 లక్షల 70 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వమేదైనా ప్రజా సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే ప్రజా పాలన సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఎండి.సాబీర్ అలీ, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు,మహిళా నాయకులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# సంక్షేమ సంఘాల వల్లే కాలనీలో అభివృద్ధి:

## కార్పొరేటర్ కొలుకుల జగన్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంక్షేమ సంఘాల వల్లే కాలనీలో అభివృద్ధి చెందుతుందని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు.జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్య నగర్( బి బ్లాక్)నూతన కమిటీ సభ్యులు మంగళవారం కార్పొరేటర్ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో అభినందించారు.ఈ కార్యక్రమలో కమిటీ అధ్యక్షులు సిహెచ్.సురేందర్,ఉపాధ్యక్షులు సోమేశ్వర్,కిరణ్,ప్రధాన కార్యదర్శి. బుచ్చిబాబు,కోశాధికారి లక్ష్మారెడ్డి,సభ్యులు దుర్గాప్రసాద్,యుగంధర్ సింగ్,బాలేశ్వర్,వీరేశం,రాజు, సంజీవరెడ్డి లు తదితరులు పాల్గొన్నారు..



# కెపిహెచ్బీ కాలనీ ఏఐటీయూసీ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కేపీహెచ్బీ కాలనీ ఏఐటియుసి ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కేపీహెచ్బీ కాలనీలో జరిగిన ఆటో యూనియన్ నేతల సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గురు రాఘవేంద్ర కన్స్ట్రక్షన్ చైర్మన్ అంకాల శ్రీరాములు, అధ్యక్షుడిగా గజ్జల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మర్రి నోమేష్, కోశాధికారిగా జి కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కార్యనిర్వాక అధ్యక్షుడిగా బట్టు సుబ్బరాజు, ఉపాధ్యక్షులుగా ఎస్. మారుతి (బబ్లు), ఎస్. ప్రవీణ్, టి.బాలు, పి.యుగేందర్, డి.రామారావు, చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా కొప్పుల సర్వేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రవి గౌడ్, ఓ.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా వై.కాసులు, టీ. మల్లి,ఎం.నాగరాజు, శంకర్ నాయక్, వీరబాబు,గోపాల్, సత్యనారాయణ, ఎం.నర్సింలు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత, ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం,ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు చేయూతనందించాలి:

## హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వికలాంగులను చిన్నచూపు చూడకుండా దాతలు,స్వచ్ఛంద సంస్థలు మానవత దృక్పథంతో చేయూతనందించేందుకు ముందుకు రావాలని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ అన్నారు.ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జగదిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్ లో అశోక చక్ర వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో హెల్పింగ్ హార్డ్ సొసైటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన సంఘ సేవకులు,ఎంఐఎం డివిజన్ అధ్యక్షులు మమ్మద్ మతిన్ సహకారంతో ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్లు అందజేశారు.ప్రతి సంవత్సరం వికలాంగుల దినోత్సవాన్ని జరుపుతున్న హెల్పింగ్ హార్డ్ సొసైటీ విజయ్ కుమార్ కు అశోక చక్ర దివ్యాంగుల సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక చక్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు ఏసుబాబు,మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్,బాబురావు,అరుణ్ కుమార్,శంకర్,శ్రీనివాస్ రెడ్డి,వరప్రసాద్,గోపాల్ విజయ, రమా,రేఖ,లలిత తదితరులు పాల్గొన్నారు..



# పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసేవాళ్లే విభిన్న ప్రతిభావంతులు :

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్, గాజులరామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విభిన్న ప్రతిభావంతులకు జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పట్టుపడితే పని పూర్తయ్యేంతవరకు పట్టు వీడని విక్రమార్కుల్లాగా పని చేసేవాళ్లే విభిన్న ప్రతిభావంతులు అని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తమ సాంస్కృతిక నాట్యంతో అందరినీ అలరించిన సాంస్కృతిక కళా బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే పలువురు విభిన్న ప్రతిభావంతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించడంతో పాటు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం విభిన్న ప్రతిభావంతుల స్వయం ఉపాధి కోసం 5 విభిన్న ప్రతిభావంతుల గ్రూపులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున రుణాలను అందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,జంట మున్సిపల్ సర్కిళ్ల కమిషనర్లు నరసింహ,మల్లారెడ్డి, మున్సిపల్ సిబ్బంది,స్థానిక నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..



# ఎల్లమ్మబండ బస్తీ దావకారణం తనిఖీ చేసిన

## బిఆర్ఎస్ నేత ఎర్రవల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్లో కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణా రావు ఆదేశాల మేరకు ఎల్లమ్మబండలోని (%ఖూఎజ%) బస్తీ దవఖానలో బిఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎల్లమ్మ బండ లోని బస్తీ దవాఖానను సందర్శించడం జరిగిందని ఫార్మసీస్ట్ ప్రియాంక అక్టోబర్ 2న రిజైన్ చేసి వెళ్తే ఇప్పటివరకు కూడా ఆఫీస్ లో ఎవరిని అపాయింట్ కూడా చేయని పరిస్థితి మాకు అక్కడ తెలిసిందని చెప్పారు. అదేవిధంగా జన్మభూమి కాలనీలో మేము వెళ్లిన వెంటనే కాలనీలో నివసించే తరుణ్ అనే వ్యక్తి కుక్క కరవడంతో అక్కడికి వచ్చాడనీ దానికి సంబంధించిన ఇంజక్షన్లు లేవు చలి వాతావరణం లో జ్వరాలు, జలుబు, ఇతరితర జబ్బులకు సంబంధించిన టాబ్లెట్స్ అందుబాటులో లేవని, అసలు హాస్పిటల్ లో ఇండెంట్ రాసి మెడిసిన్స్ తెప్పియడానికి కూడా సంబంధిత సిస్టర్స్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఏ ఒక్క రోగులకు దవాఖానాలో కనీస వసతులు లేవనీ దవాఖానలో బిపి,షుగర్ టాబ్లెట్స్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నా రన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలకు దృష్టిలో ఉంచుకుని బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసారనీ ఈ ప్రభుత్వం బస్తి దవాఖానాలను సుస్తి చేసిందనీ నేటికీ ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు ఏమి చేసిం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ కుమారుడు అర్కల ఓంకార్ ముదిరాజ్ (కన్నె స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్,కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ,మహేందర్ యాదవ్,నర్సింగం,భరత్ కుమార్,కిష్టాయిపల్లి మాజీ సర్పంచ్ పులిగిళ్ల ప్రకాష్ చారి,మాజీ సర్పంచ్లు,ఉప సర్పంచులు,వార్డు ప్రెసిడెంట్లు, స్థానిక నాయకులు,గురు స్వాములు,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని,ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎస్.నర్సింహారెడ్డి,డి.కృష్ణ లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 60,000/-, 52,500/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు.ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న వారు కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు,నాయకులు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు.ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.పలువురు పలు ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి డిపార్ట్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, సంజీవ్ కుమార్, లక్ష్మణ్, యువరాజ్,వెంకటస్వామి,భాస్కర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు..



# వివేకానంద నగర్ డివిజన్లో బస్తీ దావఖానాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన

## కార్పొరేటర్ రోజా దేవి...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర్ నగర్ , బాగ్ అమీర్ లోని బస్తీ దవఖానాల్లో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్, బాగా అమీర్ బస్తీ దవాఖానా లలో స్థానిక నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసి పేషంట్లని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ దావకానలా పరిస్థితి మరి అద్వానంగా మారిందని గత పది నెలల నుండి హాస్పటల్లో మెడిసిన్స్ స్టాక్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. బిపి, షుగర్, దగ్గు, జలుబు, జ్వరం ఇలాంటి కామన్ మెడిసిన్స్ కూడా ప్రభుత్వం ఇవ్వలేక పోతుంది ,హాస్పిటల్ లోని డాక్టర్స్ కి స్టాఫ్ కి సరిగ్గా జీతాలు అందించలేకపోవడం, గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం కెసిఆర్ గారు పేద ప్రజలకు మంచి ఉద్దేశంతో ఎలాంటి కష్టం కలగకుండా ఉండాలని బస్తీ దౌఖానాలు ఓపెన్ చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారందరికీ సమయానికి మందులు మరియు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బస్తీ దవఖానాలను మూసివేసే పరిస్థితికి తీసుకొస్తుంది ఇలా పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆంజనేయులు, జగదీష్ గౌడ్, బాబు, యాదగిరి, ఎర్ర లక్ష్మయ్య, సోమయ్య, రమేష్ రావు, సత్యనారాయణ, కొండలరావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా

**ఢాకా,నవంబర్ 3తెలుగు వెలుగు:**

బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన చిన్మయి కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా పడింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు డిఫెన్స్ లాయర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో చిట్టగాంగ్ కోర్టు ఆయన బెయిల్ పిటీషన్‌పై విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో తేదీకి వాయిదా వేసింది. కోర్టు రూమ్‌కు ఉదయం 11 గంటలకు డిఫెన్స్ లాయర్ హాజరు కాలేదని, దీంతో బెయిల్‌ను వాయిదా వేస్తున్నట్లు చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సైఫుల్ ఇస్లామ్ ఆదేశాలు ఇచ్చారు. కృష్ణదాస్ తరపున వాదించేందుకు సిద్ధమైన లాయర్‌ను ఇస్లామిస్టులు చితకబాదినట్లు ఇస్కాన్ ఓ ప్రకనటలో తెలిపింది. ఆ లాయర్ ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నట్లు పేర్కొన్నది. బెయిల్ విచారణకు హాజరు అవుతారన్న నేపథ్యంలో సుమారు 70 మంది హిందూ లాయర్లపై కేసులు పెట్టినట్లు బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతని జాగ్రన్ జోట్ తెలిపింది. కృష్ణదాస్‌ను డిఫెండ్ చేస్తున్న లాయర్లపై దాడి జరుగుతున్నట్లు ఆ సంస్థ ఆరోపించింది. డిఫెన్స్ లాయర్ ఎవరూ హాజరుకాలేదని చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ పోలీసు అదనపు డిప్యూటీ కమీషనర్ మోఫిజుర్ రెహ్మాన్ మీడియాకు వెల్లడించారు. బెయిల్ విచారణ సందర్భంగా కోర్టు ఆవరణలో సెక్యూర్టీని పెంచారు. కోర్టు సమీప ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు పెట్రోలింగ్ నిర్వహించాయి.



# అయోధ్యలో జరుగుతున్న పెండింగ్ పనులు

**లక్నో, నవంబర్ 3తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది. కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ న్రుపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.



# పుష్ప-2 టిక్కెట్ ధరల పెంపు

## ధరల పెంపుపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్3తెలుగు వెలుగు ప్రతినిధి:**

టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా టికెట్ ధరలు పెంపుపై హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షో లకు భారీగా టికెట్ ధరలు పెంచారని, సామాన్యులు మూవీ చూసే పరిస్థితి లేదని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలు రెండు వారాల్లో సమర్పించాలని మైత్రి మూవీస్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ డేస్ లో రిలీజ్ రోజే సినిమా చూసిన సందర్భాలు ఉన్నాయన్న న్యాయమూర్తి..ఇప్పట్లో కుటుంబం మొత్తం సినిమా వీక్షించాలంటే 8 వేలు రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పుష్ప 2 బెనిఫిట్ షో ద్వారా వచ్చే నగదు ఎక్కడికి మళ్లిస్తున్నారని పిటిషనర్ ప్రశ్నించారు. అయితే, పూర్తి నివేదిక పరిశీలించి ఆదేశాలు ఇస్తామని హైకోర్టు తెలిపింది. జీవోలను సైతం పరిశీలిస్తామని పేర్కొంది. రాత్రి 10 గంటలకు షో వేస్తే మధ్యరాత్రి 1 అవుతుందని పిల్లలకు నిద్ర అవసరమని హైకోర్టు అభిప్రాయపడింది.కాగా, పుష్ప-2 సినిమా టిక్కెట్ రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిన సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో టిక్కెట్ ధరపై రూ. 800 వరకు పెంచింది. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు రూ. 200, ఆ తర్వాత కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చింది. అయితే, ఈ సినిమా టిక్కెట్ రేట్లను భారీగా పెంచడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడిగా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకుడుగా ఉన్నారు. డిసెంబర్ 5 న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.




# 'సీజ్ ద షిప్' -తరువాత ఏం జరిగింది? సీజ్ అయిందా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏపీ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ సినిమాటిక్ డైలాగ్ 'సీజ్ ద షిప్..' తెలుగు నాట ఐదు రోజులుగా హల్ చల్ చేస్తోంది. కాకినాడ యాంకరేజీ పోర్టులో బియ్యం తరలింపు కోసం సిద్ధమైన పనామా దేశానికి చెందిన 'స్టెల్లా ఎల్' అనే షిప్‌ను సీజ్ చేయాలంటూ ఉపముఖ్యమంత్రి ఆదేశించిన తర్వాత 'సీజ్ ద షిప్' అనే మాట ట్రెండ్ అయ్యింది. అయితే, స్వయంగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ అధికారులు ఆ షిప్‌ను ఇంకా ఎందుకు సీజ్ చేయలేదు? మరో దేశానికి చెందిన షిప్‌ను సీజ్ చేసే అధికారం రాష్ట్ర అధికారులకు ఉంటుందా? తనకు సంబంధం లేని శాఖలో పవన్ జోక్యం చేసుకున్నారా? అసలు అలా పోర్టులోని నౌకలో తనిఖీలు చేసే అధికారం మంత్రులకు, ప్రజాప్రతి నిధులకు ఉంటుందా? కాకినాడ పోర్టును స్మగ్లింగ్‌కు అడ్డాగా మార్చేశారు . ఇక్కడి నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? తీరప్రాంతంలో అక్రమ రవాణాను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైతే దేశ భద్రతకే ముప్పుగా మారుతుంది. భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు అక్రమంగా దేశంలోకి రావని గ్యారంటీ ఏంటి?' అని అధికారులను ప్రశ్నించిన పవన్ కల్యాణ్.. 'సీజ్ ద షిప్' అని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఆ షిప్‌ను సీజ్ చేయడంతో పాటు, ఈ బియ్యం రవాణా వెనుక ఎవరున్నారో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అయితే పవన్ అదేశించినట్టుగా ఏమీ జరగలేదు. ఆయన పర్యటన తర్వాత అధికారులు మిన్నకుండిపోయారు. ఏం చేయాలో తెలియకో లేక నిబంధనల వల్లనో, ఇంకేదైనా కారణం వల్లనో ఏమో గానీ.. షిప్‌ను సీజ్ చేయడం మాట అటుంచి ఆ రేషన్ బియ్యాన్ని కూడా సీజ్ చేయలేకపోయారు. 'ఇంకా షిప్ సీజ్ చేయలేదు. అందులో పీడీఎస్ బియ్యం పట్టుబడటంతో పౌర సరఫరాల శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. కస్టమ్స్ అధికారులతో మాట్లాడుతున్నారు. ఇది కస్టమ్స్ నోట్గి÷డ్ పోర్టు కాబట్టి వాళ్లే నిర్ణయం తీసుకోవాలి' అని కాకినాడ పోర్టు అధికారి ఒకరు తెలిపారు. ఐతే, తీరంలోకి వచ్చి.. ఇక్కడి నిబంధనలను అతిక్రమించిన ఏ షిప్‌నైనా సీజ్ చేసే అధికారం మన పోర్టు అధికారులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అధీనంలోని పోర్టులకు, స్టేట్ పోర్టులకు పోర్టు ఆఫీసర్ బాధ్యులుగా ఉంటారు. కేంద్రం పరిధిలోని పోర్టులకు హార్బర్ మాస్టర్ ఉంటారు. ఇండియన్ పోర్ట్స్1908 యాక్ట్ ప్రకారం.. నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసే ఏ దేశపు షిప్‌నైనా సీజ్ చేసే అధికారం వారికి ఉంటుంది. ఎందుకంటే ఆ షిప్ మన తీరంలో ఉంది కాబట్టి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాహనం తెలంగాణలో ప్రమాదానికి కారణమైతే ఎలా కేసు నమోదు చేస్తారో ఇది కూడా అంతే. వాస్తవానికి స్టేట్ పరిధిలోని పోర్టు కాబట్టి మంత్రిగా పవన్ కల్యాణ్ పరిశీలించాలని భావిస్తే ముందస్తు సమాచా రం ఇవ్వాలి. ప్రయర్ నోటీసు ఇవ్వకుండా అలా తనిఖీలు చేసే అధికారం ఎవరికీ లేదు. ఏ పోర్టులోకి అయినా సరే నోటీసు ఇవ్వకుండా వెళ్లడానికి వీల్లేదు. రైట్ ఆఫ్ అడ్మిషన్ అనేది సాధారణంగా ఇస్తారు. కానీ ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఐతే, బియ్యం స్మగ్లింగ్ కిందకు రాదు, ఎగుమతుల కిందకే వస్తుంది. ప్రభుత్వ అనుమతి వచ్చే వరకూ ఆ షిప్‌ను పంపొద్దు. కాగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం మధ్యాహ్నం భేటీ అయిన



తర్వాత ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన వెలువడింది.కాకినాడ పోర్టుకు ఐపీఎస్ కేడర్ స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను నియమించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంత్రులు అచ్చెన్నాయుడు, సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులతో సోమవారం జరిగిన సమీక్షలో నిర్ణయించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. పోర్టులో ఉన్న ఆ షిప్‌ను ప్రభుత్వం అనుమతి వచ్చే వరకు పంపొద్దని ఆదేశాలిచ్చినట్టు స్పష్టం చేసింది. 2019లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కాకినాడ పోర్టులో 41.12 శాతం వాటాను అరబిందో సంస్థకు కట్టబెట్టారని, ఆ తర్వాతే అక్కడి నుంచి విదేశాలకు రేషన్ బియ్యం ఎగుమతులు భారీగా పెరిగాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోని చివరి మూడేళ్లలో కాకినాడ పోర్టు నుంచి రూ.48,537 కోట్ల విలువైన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేశారని మంత్రి చెప్పారు. 'కాకినాడ పోర్టు మీదే కూటమి ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దానికి కారణం ఉంది. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. అక్కడ ఏం జరుగుతోందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పకడ్బందీగా వ్యూహం రచించి ఆఫ్రికన్ దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెట్టారు. మన రాష్ట్రంలో గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగితే... ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ఒక్క కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి అయిన బియ్యం విలువే రూ. 48,537 కోట్లు అంటే బియ్యం మాఫియా ఏ విధంగా రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ కంపెనీ నుంచి అరబిందో రియాల్టీకి 41.12 శాతం వాటా బదిలీ అయ్యింది. అరబిందో కంపెనీ పోర్టు టేకోవర్ చేసిన తరువాత ఊహించని తీరిలో 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశారంటే ఏ మేరకు దందా జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని మనోహర్ అన్నారు.

# పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**హనుమకొండ, నవంబర్ 3తెలుగు వెలుగు:**

హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఢిల్లీలోని ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

## తీవ్ర ఆందోళన చెందిన స్థానికులు

**న్యూఢిల్లీ, నవంబర్ 3తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్‌ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



# శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం

## విఐపీల దర్శనాలు రద్దు

**నంద్యాల,నవంబర్ 3తెలుగు వెలుగు:**



శ్రీశైలం దేవస్థానం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సెలవులు, భక్తులు రద్దీగా ఉండే శని, ఆది, సోమవారాలలో, వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా రోజుల్లో భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని ఈవో వెల్లడించారు. శని, ఆది, సోమవారాలు, రద్దీ రోజుల్లో ఉదయాస్తమాన, ప్రదోషకాల, ప్రాతకాల, గర్భాలయ, సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనాలు నిలుపుదల చేస్తూ ఆలయ ఈవో ఆదేశాలు జారీ చేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైదిక కమిటీ నిర్ధారించిన రోజుల్లో స్పర్శదర్శనం, అభిషేకాల రద్దు వివరాలను క్యాలెండర్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

మొదటిపేజీ తరువాయి

ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# ఏక్‌నాథ్ సిండేకు డిప్యూటీ సీఎం పదవి

మొదటిపేజీ తరువాయి

అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690